



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 6 మే, 2025




- ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు
- అక్రమార్కులకు అండగా అధికారులు?
- వాహనాలను వదిలేసి తూతూమంత్రంగా పంచనామా
- రెవెన్యూ అధికారులకు మామూళ్లు ముట్టాయా?
- చర్యలకు తాత్సర్యం ఎందుకో?

# ఇంత తెగింపా!

వివరాలు 2 లో..

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండల వ్యాప్తంగా గ్రావెల్ మాఫియా బరితెగించి తవ్వుకుపోతున్నారు.ప్రభుత్వ భూములు కనపడితే చాలు వాలిపోతున్నారు.ఇంత జరుగుతున్న అధికారుల్లో చలనం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అయితే అధికారుల మౌనానికి మామూళ్ల మత్తే కారణమనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఇందుకు సాక్ష్యం నిన్న జరిగిన ఓ సంఘటననే అని చెప్పాలి.చర్ల మండలం కలివేరు గ్రామంలో గత మూడు రోజుల క్రితం ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టి ఆరు టిప్పర్లతో గొమ్ముగూడెం గ్రామంలో ప్రారంభించనున్న ఇసుక రీచ్ కు రహదారి ఏర్పాటు చేయడానికి తరలిస్తుండగా స్థానికులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్‌గా సాబీర్ పాషా ఎన్నిక

అభినందించిన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, క్రీడాసంఘాల బాధ్యులు



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని హెూటల్ లేపాక్షి లో జరిగిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ గా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.

2లో



## నిఘా నీడలో మధిర పట్టణం

కొత్త టెక్నాలజీ కలిగిన ఏ.ఎన్.పి.ఆర్ కెమెరాలు ఏర్పాటు

ట్రైనీ ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి చొరవతో పట్టణంలో 4.30 లక్షలతో నిఘా నేత్రాలు ఏర్పాటు

మధిర, సూర్య మేజర్ న్యూస్ : నేరాల నియంత్రణకే సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తున్నట్లు మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ ట్రైనీ ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి తెలిపారు. ఆదివారం మధిర పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో ఆయన పాల్గొని రిబ్బన్ కట్ చేసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడిషనల్ కలెక్టర్ శ్రీజ ప్రత్యేక చొరవతో 4.30 లక్షల మున్సిపాలిటీ నిధులతో మధిర పట్టణంలో ప్రధాన కూడళ్లలో 44 అప్డేటెడ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లువెల్లడించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

2వ పేజీలో...

## ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతులు ఆందోళన

- రోడ్డుపై బైఠాయించిన రైతులు
- స్తంభించిన ట్రాఫిక్....
- ఏపిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు



7లో



## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన నిర్ణయాలు

సూర్య ఎఫెక్ట్

- సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వండి
- ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

వైరా సూర్య మేజర్ న్యూస్ : ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సైదులు అన్నారు.

2లో




సూర్య
www.suryaa.com
మంగళవారం 6 మే, 2025

# ఇంత తెగింపా!

మొదటి పేజీ తరువాయి



చర్ల తహసిల్దార్ ఈ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలా వద్దా అనే మీమాంసతో కాలయాపన చేయడంతో గ్రావెల్ రవాణా చేసిన టిప్పర్లు జారుకున్నాయి.స్థానికుల నుండి వత్తిడి పెరగడంతో చేసేదేమీ లేక తవ్వకాలు జరిపిన ప్రాంతానికి శనివారం వెళ్ళిన తహసిల్దార్ అక్కడ ఉన్న ఎక్సావేటర్ ను ఫోటోలు తీసి ఎలాంటి చర్యలూ తీసుకోకుండా వెనక్కి వచ్చేయడం పట్ల తీవ్ర విమర్శలు రావడంతో మళ్ళీ సోమవారం తవ్వకాలు జరిగిన స్థలానికి వెళ్లి తూతూమంత్రంగా కొలతలు వేసుకుని వచ్చారు.ఈ విషయమై స్థానిక పాత్రికేయులు వివరణ అడుగగా జరిమానా విధించే విషయం మైనింగ్ శాఖకు రాస్తానని తెలిపారు.అక్రమంగా తవ్వకాలు చేపట్టిన భారీ యంత్రం, రవాణా చేసిన వాహనాలను సీజ్ చేస్తారా అని అడుగగా ఆ చర్యలు కూడా మైనింగ్ శాఖ చూసుకుంటుందని దాటవేసారు.స్థానిక ప్రజల అవసరాలకు ఇసుక, మట్టి తీసుకు వచ్చే ట్రాక్టర్లను జప్తు చేసి సుమారు రూ 10వేల వరకూ జరిమానా విధించే రెవెన్యూ అధికారులకు ఇసుక కాంట్రాక్టర్లు ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో చేపడుతున్న అక్రమ తవ్వకాలు కనబడడం లేదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వారు ముట్టజెప్పే మామూళ్ళ మత్తులో జోగుతున్నారా అని మండిపడుతున్నారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులే ఆమ్యామ్యాలకు ఆశపడి అక్రమార్కులతో చేతులు కలపడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### వదిలేసిన వాహనాల సంగతేంటి?

గత కొద్ది రోజుల క్రితం చర్ల మండల పరిధిలోని ఆర్ కొత్తగూడెం గ్రామపంచాయతీలో ఆర్ఓఎఫ్ఆర్ భూములలో అక్రమంగా తవ్వకాలు చేపట్టి గ్రావెల్ ను రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను అటవీశాఖ అధికారులు సీజ్ చేసి సుమారు రెండు లక్షల రూపాయల జరిమానా విధించారు. ఆ సంఘటన జరిగి వారం గడవకముందే తేగడ గ్రామపంచాయతీ లోని రాజీవ్ నగర్ కాలనీలోని ప్రభుత్వ భూమిలో తవ్వకాలు చేపట్టారు. ఈ విషయం తెలిసి కూడా చర్యలు తీసుకోవడంలో తహసిల్దార్ ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తుండడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకునే విషయంలో అటవీ, రెవెన్యూ రెండు శాఖలలో ఎంత తేడా ఉందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు అక్రమ మైనింగ్ పై దృష్టి సారించి అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టిన యంత్రాలను, రవాణా చేసిన వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్‌గా సాబీర్ పాషా ఎన్నిక

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రతిపాదన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ జీ .యుగంధర్ రెడ్డి ప్రతిపాదించగా అన్ని క్రీడాసంఘాలు ఏకగ్రీవం ఆమోదించారు .ఈ సందర్భంగా ఎస్.కె.సాబీర్ పాషా మాట్లడుతూ భద్రాద్రి కొత్తగుడెం జిల్లా లో మంచి ప్రతిభావంతులైన క్రిడాకారులు ఉన్నారని,జిల్లా లో ఒక్క పెద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించుకోవాలని దానికి షుమారు 46 ఎకరాలు స్తలం అవసరము ఉంటుందని, తద్వరా అన్నిక్రిడలకు కోచ్ లు, క్రీడాపరికరాలూ సాధనకు తనవంతు కృషి ఎప్పటికి ఉంటుందని తెలిపారు . ఈ సందర్బములో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ జీ .యుగంధరెడ్డి , చైర్మన్ కె.మహిధర్ ,వైస్ ప్రెశిడెంట్ వై . వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పి. కాశి హుస్సన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి బరిగెల భూపేష్ కుమార్, మట్టపర్తి రమేశ్, జిల్లా రెజ్లింగ్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు , జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి డి.మల్లికార్జున ,సినియర్ అథ్లెట్ ఎండీ .బాబ్జి ,చిఎఫ్ కోచ్ పి .నగేందర్,జిల్లా తైక్వాండోయ్ కార్యదర్శి ఈ.మొగిలి ,జిల్లా కరాటే సెక్రటరి ఇంద్రాల శ్రీదర్ ,జిల్లా కేంద్రం షూటింగ్ సెక్రటరి ఎండీ .అబ్దుల్ నబీ , బాస్కెట్బాల్ కోచ్ బాబు,జిల్లా టేబుల్ టెన్నిస్ జాయంట్ సెక్రటరి రియాజ్ , జిల్లా జూడో అధ్యక్షుడు ఐ.అదినారాయణ , ,జిల్లా వూషూ సెక్రటరి రఘు ,జాయంట్ సెక్రటరి రమేశ్ జిల్లా సాఫ్ట్బాల్ జాయంట్ సెక్రటరి ఎం.జస్వంత్ బాక్సింగ్ కోచ్ లు సత్తిబాబు ,ఈశ్వర్ , శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# ఘనంగా బ్రాహ్మణ ఉచిత సామూహిక ఉపనయనముల వివాహ పరిచయ వేదిక




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి దీవెనలు తో కొత్తగూడెం బ్రాహ్మణ సమాఖ్య సహకారం తో భద్రాచలం శ్రీ సీతారామచంద్రుల పవిత్ర పుణ్యక్షేత్ర సన్నిధిలో, అంబా సత్రంలో ఉదయం బ్రాహ్మణ ఉచిత సామూహిక ఉపనయముల వివాహ పరిచయ వేదిక సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో 500 మంది అతిథులు 20 మంది ఉపనయన వటువులు పాల్గొన్నారు. ఈ వేడుకకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బ్రాహ్మణ ఉచిత సామూహిక పరిచయ వేదిక భగవంతుని సన్నిధిలో నిర్వహించడం ఎంతో ఆశీర్వాదముగా ఉంటుందన్నారు. నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలోఅధ్యాక్షులు సుశీల్‌కుమార్, కార్యదర్శి వి.సుధాకర్. ఫణిరాజు, కరివేన సీతారామయ్య, కృష్ణార్జునరావు, హనుమాన్, మోహన్‌శర్మ, సుంకర రామచంద్రరావు, కోట వెంకట్, రాఘవరావు, రాజారావు, కృష్ణమూర్తి, శశికాంత్ శర్మ, సాంబశివరావు, దుర్గాప్రసాద్, కాకరాల, గోపాలరావు, రామచంద్రరావు, హరిరామప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఈ నెల 20న జరిగే'దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వ ర్లు పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ప నిచేస్తున్న మోరంపల్లి బంజర ప్రాంతంలో పనిచే స్తున్న ఉపాధి కార్మికుల్ని ప్రాంతానికి వెళ్లి ఉపాధి కార్మికులను సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపా ధి పనిని లేకుండా చేయాలనే ఆలోచనతో పని కూడా చూపించలేని పరిస్థితి చేస్తుందని ఆయన ఆరోపించారు. సారపాక సోంపల్లి మోతే ఇంకా మండలంలో గ్రామ పంచాయతీలో పని పెట్టే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. మండల అధికారులు పని చూపించట్లే దని బడ్జెట్లో రూ 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల డ బ్బులు పని చేసిన వారికి ఇచ్చే పరిస్థితి లేక పనిని తగ్గిస్తున్నారన్నారు. రూ 300 లు వేతనం పడే విధంగా అధికారులు చేయట్లేదని కొలతల పేరుతో చాలా దారు ణంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కేంద్రం లో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ నాలు గు లేబర్ కోడ్ల్ తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టే స్తున్నారని ఆయన అన్నారు.ఎనిమిది గంటల పని చట్టాలని మార్చి12 గంటలకు చేస్తున్నారని అందుకు, దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె మే20 న జరుగుతుంద ని ఆయన అన్నారు. వ్యవసా య కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయా లని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో మోహా న్ రెడ్డి,బాల నారాయణరెడ్డి, రాజేంద్ర రెడ్డి, రా మచంద్ర రెడ్డి, శివకుమారి, లీలావతి, ధనలక్ష్మి, పాల్గొన్నారు.

# నిఘా నీడలో మధిర పట్టణం

మొదటి పేజీ తరువాయి

నేరాలు జరిగిన సందర్భంలో దర్యాప్తునకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడం ఎంతో సులువైందన్నారు. స్థానిక సంస్థలు, వ్యాపార వేత్తలు, విద్యాసంస్థలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పా టుకు సహకరించాలన్నారు. మాదక ద్రవ్యాలు, గంజా యిని అరికట్టడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీ సులకు సమాచారం ఇవ్వాలన్నారు.పట్టణ అభివృద్ధితోపాటు నేరాల సంఖ్య పెరు గుతుందని, గతంలో ఎంతో మంది దూర ప్రాంతాల నుంచి వచ్చి నేరాలకు పాల్పడ్డ సం ఘటనలు ఉన్నాయన్నారు. తరచుగా ప్రమాదాల జరిగే ప్రాంతాల్లో కొత్త టెక్నాలజీ కలిగిన ఏ ఎన్ పి ఆర్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.సైబర్ నేరాలు జరగకుండా ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మధిర పట్టణంలో బస్టాండ్ దగ్గర, ఆర్వి కాంప్లెక్స్, ట్యాంక్ బండ్, శాంతి థియేటర్, వైయస్సార్ సర్కిల్, రెడ్డి గార్డెన్, అంబేద్కర్ సెంటర్, రాయపట్నం సెంటర్, లడక్ బజార్, ఆతుకూరు క్రాస్ రోడ్, నందిగామ క్రాస్ రోడ్, శివాలయం రోడ్డు వద్ద ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్సై వక చంద్రశేఖర్, ట్రైన్ ఎస్సై నవితాసాయిని మరియు పోలీస్ సిబ్బంది హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి

సోమవారం “నేటి దినపత్రిక సూర్య “ లో “కాసుల కోసం కాన్పులు వ్యాపారం” అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన సంబంధిత శాఖ జిల్లా అధికారుల ఆదేశాలతో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ వైరా మండలంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఒకటైన మురళీకృష్ణ హాస్పిటల్ ను రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి ఓటి అసిస్టెంట్స్,క్వాలిఫైడ్ నర్సులతో అర్హత ఉన్న వైద్యులు మాత్రమే వైద్యం చేయాలని,సాధారణ ప్రసవాళ్ళకే ప్రాధాన్యం ఇవ్వాలని, సాధారణ ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

# మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయండి

## మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్రంలో మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో సుమారు 10,000 మంది విద్యార్థులు ప్రతి ఏటా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి బయటికి వెళ్తున్నారని, మైనారిటీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు లేనందున అనేక మంది విద్యార్థులు గత ఐదేళ్లుగా ఇంటర్ తర్వాత చదువులకు స్వస్తి పలుకుతున్నారని అన్నారు. యస్సీ, యస్టీ, బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా 79 గురుకుల డిగ్రీ కళాశాలలున్నాయని, మైనారిటీలకు మాత్రం ఒక్క కళాశాల కూడా లేదని అన్నారు. దీని కారణంగా గురుకులాలో ఇంటర్ వరకు చదివిన విధ్యార్దులు ఉన్నత విధ్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కావున బాల, బాలికల కొరకు వేర్వేరుగా ఉమ్మడి జిల్లాలలో మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, మైనారిటీ గురుకులాల కార్యదర్శి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మెన్ లకు లేఖల ద్వారా తెలియచేయడం జరిగిందని అన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న “రవి దంపతులు”

## పేద వైశ్య కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ




**కొత్తగూడెం అర్బన్, సూర్య( మేజర్ న్యూస్)–** ప్రముఖ వ్యాపారవేత్త, పాల్వంచ కార్తిక వనమహెూత్సవం ట్రస్టు అధ్యక్షులు సంక రవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం రవి దంపతులు 30వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఒక నెల నిత్య అవసర సరుకులు,టిక్కి బియ్యం ఇవ్వటం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమిటి సభ్యులు పట్టణ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్, కోషాధికారి నరేంద్రుల రిషి కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గునిపాటి సుధాకర్,కొయ్యాడ నగేష్, ఉప్పల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర మోటర్ సైకిల్ దొంగ అరెస్టు

## వివరాలు తెలిపిన డిఎస్పీ సతీష్‌కుమార్





**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట పోలీసుల వాహన తనిఖీలలో అంతరాష్ట్ర మోటారు సైకిళ్ళ దొంగ పట్టుబడ్డాడు. ఈ మేరకు దొంగను, దొంగిలించబడిన వాహనాలను సోమవారం డిఎస్పీ సతీష్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద మీడియా ముందు హాజరు పర్చారు. డిఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం స్థానిక ఎస్సై అఖిల తన సిబ్బందితో భద్రాచలం రోడ్డులో పెట్రోల్ బంకు సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా పేటలో దొంగిలించిన మోటారు సైకిల్‌తో పరారౌతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సదరు వ్యక్తి ఎపిలో ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన ఆటో డ్రైవరు గా పనిచేసే ముత్యాల.గణేష్‌గా గుర్తించారు. ఈ క్రమంలో పోలీసులు తమదైన శైలిలో విచారించగా 10 మోటారు సైకిళ్ళు దొంగతనం చేసినట్లుగా చెప్పి ఇందులో ఆశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిదిలో3, ధమ్మపేట పోలీస్ స్టేషన్ పరిదిలో 1, పక్క రాష్ట్రం అయిన ఎపిలోని తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిదిలో 6 దొంగిలించినట్లు తెలిపాడు.గణేష్ మద్యానికి, జల్సాలకు, వ్యసనాలకు అలవాటుపడి వచ్చే ఆదాయం అతని అలవాట్లకు, జల్సాలకు సరిపోక పోవడంతో సుమారు గత 6 నెలల నుండి మోటారు సైకిల్ లను దొంగతనాలు చేస్తున్నాడు. అట్టి మోటారు సైకిల్‌లను పోలీసు వారు పంచుల సమక్షంలో స్వాదీన పరుచుకుని ముద్దాయిని రిమాండ్ కు తరలించినారు. తెలంగాణలో దొంగిలించినవి ఆంధ్రాలో, ఆంధ్రాలో దొంగిలించినవి తెలంగాణాలో నెంబర్ ప్లేట్లు మార్చి అమ్మేందుకు ప్రయత్నం చేయడం, బస్టాండ్, సంతలు, దుకాణలు, రద్దీగా ఉండే ప్రదేశాలలో నిలిపి ఉన్న వాహనాలను నకిలీ తాలపు చెవులతో తస్కరించడమే నిందితుడి పడి అని డిఎస్పీ తెలిపారు. చాకచక్యంగా దొంగను పట్టుకోవడం లో ప్రతిభ కనబర్చిన అశ్వారావుపేట పోలీసులను డిఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు, ఎస్ఐలు యయాతిరాజు, అఖిల, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రరావు, కానిస్టేబుల్ వేంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలి

## హెచ్.ఎం. సంతోష్ కుమార్.





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 21పిట్ లో ఈనెల 5 నుండి 21 వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపు ఫ్రీ ఆఫ్ కాస్ట్తో ప్రభుత్వ పాఠశాలలోఆరు నుంచి 9వ తరగతి చదివే బాల బాలికలకు వివిధ క్రీడల విభాగాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైందని ఈ సమ్మర్ క్యాంప్ ఫ్రీ ఆఫ్ కాస్ట్ కోచింగ్ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని 21 పిట్ జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ బి సంతోష్ కుమార్ కోరారు. సోమవారం నుండి ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైందని,ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో మార్షల్ ఆర్ట్స్, చిత్రలేఖనం, యోగా, క్రీడలు, నృత్యాలు, తదితర అంశాలలో ఉచితంగాశిక్షణ ఇస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సంతోష్ కుమార్,ఏ.ఏ.పి.సి చైర్పర్సన్ రమణ అన్నారు. పాఠశాల దాతలైన మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల అరుణ మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహ భావాన్ని శారీరధారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ ద్వారా మానసిక ధైర్యాన్ని కలిగి ఉండటమే కాకుండా ఆపద సమయంలో తమని తాము రక్షించుకోవచ్చు అని పేర్కొన్నారు. చిత్రలేఖనం ద్వారా మనసులోని భావాలను పేపర్ పై ప్రస్ఫుటించవచ్చని ఒక రూపం కల్పించవచ్చునని తెలిపారు. ఇంత మంచి అవకాశాన్ని విద్యాశాఖ కల్పించడం ఆనందదాయకమని ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించి పిల్లలను పాఠశాలకు పంపి మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకునేటట్టు తోడ్పడాలని తల్లిదండ్రులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, కృష్ణారావు, సుజాత, సింధు, విజయలక్ష్మి,శ్వేత, వరలక్ష్మి, గోపాల స్వామి, జూనియర్ అసిస్టెంట్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్త కార్యక్రమం





## పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి వి బాబూరావు

**అశ్వారావుపేట, సూర్య(మేజర్‌న్యూస్)–** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని సోమవారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతువేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి బాబూరావు,వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్‌కుమార్, ఎడిఎ రవి కుమార్, ఎడిహెచ్ డాక్టర్ ప్రదీప్ తదితరులు పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు మాట్లాడుతూ రైతు సోదరులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదులను భద్రపరచుకొని, ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించినట్లయితే రైతులు నష్టపోకుండా ఉంటారు అన్నారు. రైతులు తమకు కావలసినటువంటి విత్తనాలు, రసాయనాలు కొనుగోలు చేసేటప్పుడు తమ పంట ఉత్పత్తులను అమ్మేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏళ్ల తరబడి ఒకే పంట వేయకుండా కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలని, పంట మార్పిడి వల్ల భూసారం పెరిగి చీడపీడల ఉధృతి తగ్గి దిగుబడులు పెరిగే అవకాశం ఉందని వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సిఫార్సు చేసిన మేర ఎరువులను వాడాలని, అదే విధంగా యూరియాను భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా తగిన మోతాదులో దఫాలుగా కొద్దికొద్దిగా వేసుకోవడం ద్వారా పంట ఏపుగా పెరిగి నాణ్యమైనటువంటి దిగుబడును రావటంతో పాటు, చీడపీడల ఉధృతి కూడా తగ్గి తద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. అనంతరం ఏడిఏ రవికుమార్ మాట్లాడుతూ సాగు వీటిని ఆదా చేసుకునేటువంటి మార్గాలను రైతులకు వివరించారు. సాగునీరు, నేల కాపాడుకుంటేనే భావితరాల భవిష్యత్తు బంగారం ఏమవుతుంది అన్నారు. ఏడిహెచ్ డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ పశు పోషణ పై రైతులు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ పెట్టాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉంది అన్నారు. పశు పోషణ ద్వారా పాలు మరియు పాల ఉత్పత్తులతో పాటు పంట భూములకు కావలసిన, సేంద్రియ పదార్థం కూడా లభిస్తుంది అన్నారు. సేంద్రియ పదార్థాన్ని వాడటం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. చెట్ల పెంపకం ద్వారా కలిగే ప్రయోజనాలను అదేవిధంగా ఆయిల్ ఫామ్ తోటల సాగులో పాటించాల్సినటువంటి మెలకువలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, శాస్త్రవేత్తలు డాక్టర్ కే. నాగాంజలి, డాక్టర్ ఎం రాంప్రసాద్, డాక్టర్ ఎస్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ టీ పావని, డాక్టర్ నీలిమ, డాక్టర్ పి శ్రీలత, డాక్టర్ కే కోటేశ్వర్, డాక్టర్ కృష్ణ తేజ, డాక్టర్ ఆర్ రమేష్, డాక్టర్. ఝాన్సీ, అశ్వరావుపేట రైతు సోదరులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టజీవులను ఐక్యం చేసిన కార్ల్ "మార్క్స్" సిద్ధాంతం

## మార్క్సిజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి

## అన్యాయం, అవినతి, దోపిడి నిర్మూళన మార్క్సిజంతోనే సాధ్యం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

## సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మర్క్స్ 207వ జయంతి



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** పెట్టుబడి దారులకు సాగిస్తున్న దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు, కష్టజీవులను ఏకం చేసే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి, మానవ శ్రమకు విలువ చేకూర్చిన మహామేధావి కార్ల్ మర్క్స్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.సోమవారం మార్క్స్ 207వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్ లో మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు పార్టీలకు కలం చెల్లిందన్న వారికి చైనా విప్లవం సరైన సమాధానం చెప్పిందని, చైనా, క్యూబా, వియత్నాం వంటి దేశాలు సోసిలిస్టు మార్గంలో ముందుకు పోతున్నాయన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు డుచుకోవాలని, తద్వారా కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, దారా శ్రీనివాస్, గౌనె మని, సురేష్, లక్ష్మీనారాయణ ధనలక్ష్మి, దార లక్ష్మి, అక్తర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# వెంపటి సూర్యనారాయణ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఫంక్షన్ హాల్‌లో సోమవారం స్వర్గీయ వెంపటి సూర్యనారాయణ సంతాప సభ నిర్వహించారు.ఈ సభలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు,భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ స్వర్గీయ వెంపటి సూర్యనారాయణ విద్యార్థి దశ నుండే ఉద్యమాల్లో పాల్గొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంచి కమ్యూనిస్టు నాయకుడుగా పనిచేస్తూ ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు.తన తుది శ్వాస వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా జనంలోనే ఉంటూ పనిచేశాడని అలాంటి ఆదర్శ ఉద్యమకారులను స్మరించుకోవడమే కాకుండా,ఆ వీరుడి ఆశయ సాధన కోసం పేదోళ్ల రాజ్యాన్ని సాధించేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జాతీయ సమితి సభ్యుడు పార్టీ రాష్ట్ర సమితి నాయకులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు, పాల్వంచ పట్టణ సహాయ కార్యదర్శి డ్ ఉప్పు శెట్టి రాహుల్, పార్టీ–ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజానాట్యమండలి కళాకారులు,వెంపటి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ప్రయాణ ఇబ్బందులు చూసే బస్సులను పెంచాం : శాసనసభ్యులు కోరం కనకయ్య





కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఆడపడుచుల ఉచిత బస్సు ప్రయాణ ఇబ్బందులను గమనించి మణుగూరు, సత్తుపల్లి బస్సులను ప్రారంభించామని శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు బస్సు డిపో ఆవరణలో ఇల్లందు నుండి సత్తుపల్లి, మణుగూరు డైరెక్ట్ గా వెళ్లే నూతన బస్సులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని,పేద మహిళలందరికీ స్థితి కలిగిన వారితో సమానంగా సన్న బియ్యం తినే విధంగా అర్హులైన వారందరికీ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే సబ్సిడీతో రూ 500 లకే గ్యాస్ బండ, 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్తు, రాష్ట్ర మొత్తం తిరిగే విధంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, మహిళల పేరుతో భూభారతి చట్టం, కళ్యాణ లక్ష్మి, రైతు బీమా, రైతు భరోసా ఇంకా అనేక సంక్షేమ పథకాలను మహిళలకు అందజేసే విధంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్ మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ పట్టణ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి, వార రవి, సయ్యద్ ఆజాం, అంకపాక నవీన్ కుమార్, మొగిలి ఈశ్వర్,బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పింగళి నరేష్ నాయుడు, వచ్చా వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి నాయకులు మహబూబ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, విజయ, వీరు,ఝాన్సీ,చెంచమ్మ, పాల్గొన్నారు.

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘట్టం

### ఎదురుకాళ్ళతో కవలలు ఉన్న గర్భిణీ మహిళకు నార్మల్ డెలివరీ చేసిన వైద్య సిబ్బంది



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక అపూర్వ ఘట్టం చోటుచేసుకుంది. పాల్వంచ వైద్య సిబ్బంది ఎంతో నేర్పుతో ఎదురుకాళ్ళతో కవల పిల్లలు ఉన్న గర్భిణీకి నార్మల్ డెలివరీ చేసి తమ సత్తా చాటారు. ఇంటర్నేషనల్ మిడ్ వైఫరీ (మంత్రసాని) దినోత్సవం రోజున ఇంత క్లిష్టమైన డెలివరీ చేయటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని కాన్పు చేసిన మెడ్ వైఫ్ వేమూరు సుజాత తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, పాల్వంచ మండలం రేపల్లెవాడకి చెందిన జూపల్లి పల్లవి అనే గర్భిణీ తన రెండవ కాన్పు కోసం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి రాగా వైద్యులు పరీక్షించి కవల పిల్లలున్నారని చెప్పి తగు జాగ్రత్తలు తెలిపారు. అలాగే సుఖ ప్రసవం కోసం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని వ్యాయామాలు చేయించి శిక్షణ ఇచ్చారు. తరచుగా వైద్య సిబ్బంది చెప్పిన వ్యాయామాలు చేస్తూ, వారు ఇచ్చిన సూచనలు పాటించిన పల్లవికి నేటి ఉదయం నార్మల్ డెలివరీ ద్వారా ఇద్దరు పండంటి మగ బిడ్డలకు జన్మనిచ్చింది. తల్లి, ఇద్దరు మగ బిడ్డలు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ఎదురుకాళ్ళతో కవలలు ఉన్న గర్భిణీ మహిళకు నార్మల్ డెలివరీ చేయడం చాలా కష్టతరం పైగా ప్రైవేటు ఆసుపత్రుల్లో అయితే ఆపరేషన్ తప్పనిసరి. హైదరాబాద్ వంటి నగరాల్లో కనీసం లక్షన్నర నుండి రెండు లక్షలు వరకు ఖర్చు అవుతుంది. కానీ ముందు నుంచే వ్యాయామం చేయించి తగు సూచనలు ఇవ్వడం ద్వారా ఇటువంటి సుఖప్రసవం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధ్యమైంది.తన నైపుణ్యంతో గర్భిణీ స్త్రీల పట్ల అంకిత భావంతో సుఖ ప్రసవం చేసిన వేమూరి సుజాత, ఇతర మిడ్ వైఫ్ లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, తదితరులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో కోత లేకుండా నార్మల్ డెలివరీ ప్రోత్సహించడానికి గర్భిణీలకు వ్యాయామం,సూచనలు చేయాలని వారు కోరారు.

## ఇల్లందులో రూ.55,87,700 విలువ గల గంజాయి పట్టివేత

### ఇద్దరి అరెస్టు,ముగ్గురు పరారి

### డి.ఎస్.పి చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం,ఇల్లందు మీదుగా జహీరాబాద్ కు ఒక ఆటోలో గంజాయిని తరలిస్తుండగా పక్కా సమాచారంతో సోమవారం మధ్యాహ్నం సమీపంలోని బుజ్జయిగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్సై శ్రీనివాసరెడ్డి సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకున్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ వివరాలను వెల్లడించారు. ముద్దాయిలు ఉపయోగించిన ఆటోలు తనిఖీ చేయగా 111.75 కేజీల గంజాయి ఉన్నదని, దాని విలువ రూ. 55,87,700 అని తెలిపారు. సంఘటన స్థలంలో స్థానిక ఆజాద్ నగర్కు చెందిన సపావత్ వెంకన్న, కామారెడ్డి జిల్లా కురంపల్లి తండాకు చెందిన మూడు శ్రీనివాసులును అరెస్టు చేయగా ఒరిస్సా రాష్ట్రం చిత్రకొండకు చెందిన సందీప్ కుమార్, అదే రాష్ట్రానికి చెందిన మరో ముద్దాయి సంజు సాయి, జహీరాబాద్ కు చెందిన రాజు కుమార్ రాథోడ్లు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితుల వద్ద నుండి మూడు మొబైల్ ఫోన్లు, బజాజ్ కంపెనీ ఆటో, పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

## సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ యదుసింహారాజు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – బూర్గంపాడు మండలం సారపాకలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ను మండల విద్యాశాఖ అధికారి ఎం యదుసింహారాజు సోమవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ ఆదేశాల ప్రకారం 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. ఈ వేసవి సెలవులలో పిల్లలు సమయాన్ని వృథా చేయకుండా ఆటలు, పాటలు ,యోగా ,కరాటే వ్యక్తిత్వ వికాసం, చిత్రలేఖనం, నృత్యం వంటి వివిధ నైపుణ్యాలను సాధన చేయడం చాలా ఉపయోగకరమని ఆయన తెలిపారు. ఇందు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కొన్ని నిధులు కూడా మంజూరు చేసిందన్నారు. ఎక్కువ మంది పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. యోగ అభ్యాసం, కరాటే విద్య ,నృత్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయ యూరాలు హెచ్ దూదా సీనియర్ ఉపాధ్యాయులు ఎం. సత్యనారాయణ, బి లక్ష్మణ్, సిహెచ్ హేమ, యోజన తదితరులు పాల్గొన్నారు.

## దర్గా స్థలంపై ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు దౌర్జన్యం చేస్తున్నారు

### దర్గా షెడ్డు ను కూల్చివేశారంటూ బాధితుడు జాఫర్ ఆరోపణ



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– గత 52 ఏళ్లుగా ఇల్లందు మిషన్ స్కూల్ ఎదురుగా తమ కుటుంబం జీవిస్తూ గత ఐదేళ్లుగా హజరత్ తాజుద్దీన్ బాబా సందల్ ఉత్సవాలను జరుపుకుంటున్నామని, అయితే గత మూడు రోజుల క్రితం ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా దర్గా షెడ్డును కూల్చివేశారని బాధితుడు జాఫర్ సోమవారం విలేకరులకు తెలిపారు. దర్గా స్థలాన్ని తన భార్య పేరు మీద ఆమె అమ్మ రాసి ఇచ్చారని, ఈ విషయమై తాను కోర్టు నుండి ఇంజెక్షన్ ఆర్డర్ కూడా తెచ్చానని, అయినా కూడా అధికారులు అవి తమకు ఏమీ తెలవదని అంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరికీ ఉపయోగపడే దర్గాను యధావిధిగా కొనసాగించే విధంగా అధికారులు చూడాలని, అదేవిధంగా అన్యాయంగా తమను వేధిస్తున్న కొందరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన జి.యం చందా లక్ష్మీనారాయణ

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఇల్లందు ఏరియాలోని సింగరేణి స్థలాలను సోమవారం జి.యం (సెక్యూరిటీ) సి.హెచ్. లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇల్లందులోని సింగరేణి స్థలాలను గురించి ఏరియా సెక్యూరిటీ ఆధికారి అంజి రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. సింగరేణి స్థలాలు కబ్జా కాకుండా చూడాలని, ఎవరైనా సింగరేణి స్థలాలు కబ్జా చేస్తే సింగరేణి సంస్థ వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని, ఖాళీ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని తెలిపారు. తరువాత సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించి అక్కడ సోలార్ పవర్ ప్లాంట్ మొత్తం పరిశీలించి సెక్యూరిటీని సిబ్బందిని పెంచాలని సూచించారు. అలాగే సింగరేణి సంస్థ కేబుల్ మెటీరియల్ దొంగతనం కాకుండా చూడాలని వాటి గురించి తగిన సూచనలు చేసారు. తదుపరి జే.కే ఓ.సి. లోని స్క్రాప్ యార్డ్ ని మరియు అక్కడే ఉన్న పాత టైర్లని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆధికారి అంజి రెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) – ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నప్రసాద వితరణ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. సీతారామ ప్రాజెక్టు లోని హెచ్ఈసి కంపెనీ సిబ్బంది మంతెన కేశవరావు– కళావతి దంపతులుఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ చేశారు .ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 06 మే 2025

# కాసులు కొట్టు... బర్త్ సర్టిఫికెట్ పట్టు

-కాసుల కోసం కక్కుర్తి పడుతున్న కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు

-వైరా కేంద్రంగా నకిలీ సర్టిఫికెట్స్ దందా

-నకిలీ సర్టిఫికెట్ తో మైనర్ కు కళ్యాణ లక్ష్మి

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

దేశంలో ఉగ్రదాడి అలజడి రేపిన సమయంలో కూడా వైరా లో మాత్రం కొంతమంది అక్రమార్కులు అమాయకుల అవసరాలను ఆసరా చేసుకుని నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారు.డబ్బులు ఇస్తే చాలు పాకిస్తాన్ వాళ్లకైనా బర్త్ సర్టిఫికెట్ ఇచ్చే మహాగణులు వైరా కేంద్రంగా దందా కొనసాగిస్తున్నారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.కొందరు ఉద్యోగులు కూడా ఇందులో భాగస్వాములై డబ్బు కోసం ఎంతకైనా తెగించి అంగట్లో సరుకుల్లా ఎవరికైనా బర్త్ సర్టిఫికెట్లు జారీ చేసే స్థాయికి దిగజారటం వ్యవస్థలోని అవినీతిని,బాధ్యతరాహిత్యాన్ని కూడా తెలియజేస్తున్నాయి.ఉపాధి కోసం యువత నకిలీ సర్టిఫికెట్ల వెంట పరుగులు పెరుగుతుండటంతో వైరాలో నకిలీ సర్టిఫికెట్ల దందా మూడు పువ్వులు,ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.పదవ తరగతి నుంచి మొదలు ఏ సర్టిఫికెట్ కావాలన్న ఒరిజినల్ ను తలదన్నేలా క్షణాల్లో తయారు చేసి అందిస్తారని విశ్వసనీయ సమాచారం.తాజాగా తల్లాడ మండలంలోని సుమారు 16 ఏండ్ల వయస్సు ఉన్న బాలికకు సైతం కల్యాణలక్ష్మి మంజూరు చేయడం చర్చనీయాంశంగా మారింది.వివాహ ధృవీకరణ పత్రం మంజూరు చేసే సమయంలో పంచాయతీ కార్యదర్శి ఏ విధమైన పరిశీలన చేయడం లేదా లేక కాసులకు కక్కుర్తి పడ్డాడా అనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది.ఆ మైనర్ బాలికకు వివాహం చేయడమే నేరమే కాకుండా కళ్యాణ లక్ష్మి కోసం వైరా మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పటల్ లో జన్మించినట్టు సృష్టించి వైరాలోని ఓ ప్రముఖ నాయకుడి మీ సేవ ద్వారా కల్యాణలక్ష్మి పథకానికి అవసరమయ్యే వయసు నిర్ధారణ తెలిపే నకిలీ సర్టిఫికెట్స్ తయారు చేసి కళ్యాణ లక్ష్మి చెక్కును పొందినట్లు సమాచారం .ఇలా ఎవరికి వారు అడ్డదారులు తొక్కుతూ లబ్ధి పొందుతున్నారు. మరోవైపు విదేశాలలో ఉంటున్న వారికి సైతం కల్యాణలక్ష్మి పొందుతున్నా తహసీల్దార్ దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన కూతురుకు ఇటీవల బాల్య వివాహం చేశారు.అనంతరం కల్యాణలక్ష్మికి దరఖాస్తు చేసుకొని సదరు వ్యక్తి తహసిల్దార్‌కు సమర్పించాడు.అది బాల్య వివాహం అని తెలిసినా అధికారులు మాత్రం ఓ నాయకుడు మాట విని అది బాల్య వివాహం కాదంటూ ధ్రువీకరణ పత్రం రాయించి కల్యాణలక్ష్మి అర్హత పత్రాన్ని సృష్టించినట్లు సమాచారం.ఇదిలా ఉంటే మండలంలోని అనేక గ్రామాల్లో అనర్హులు కూడా కొందరు కల్యాణలక్ష్మి చెక్కులు పొందుతున్నా రని,దీనిపై తహసీల్దార్ దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

**పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం**

మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న వివాహాల్లో,వివాహ ధ్రువీకరణ పత్రాన్ని అందించే కొంతమంది పంచాయతీ కార్యదర్శులు నూతన వధూవరులకు సరైన వివాహ అర్హత వయస్సు ఉన్నదా? లేదా? అని పరిశీలించకుండా,వివాహ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేస్తున్నారు.వీటితో పాటు వివాహం జరిగిన రెండు మూడు సంవత్సం ాలకు కూడా వివాహ ధ్రువీకరణ పత్రాన్ని నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేస్తున్నారనే విమర్శ, చేతివాటం పొంది వివాహ ధృవీకరణ పత్రాలు మంజూరు చేస్తున్న విమర్శలు పలు గ్రామాల్లో వినిపిస్తుంది.

**వైరా కేంద్రంగా నకిలీలు..**

మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి చెందిన యాజమాన్యం, మీసేవ కేంద్రం,ఓ ప్రభుత్వ ఉద్యోగి కలిసి నిరంతరం కల్యాణలక్ష్మి అర్హతకు వయసు నిర్ధారణ తెలిపే నకిలీ స్టడీ సర్టిఫికెట్స్ అందిస్తూ వేలాది రూపాయలను అక్రమ మార్గంలో అర్జిస్తున్నారనే విమర్శ వినిపిస్తుంది.దీనిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నకిలీ ధ్రువపత్రాలు అందించే ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు:-తహశీల్దార్ వి.సురేష్**

బాల్య వివాహం చేయటం చట్టరీత్యా నేరమని,ఆ నేరానికి తోడు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రభుత్వం పథకాలను పొందుటం మరొక నేరమని, కళ్యాణ లక్ష్మి చెక్కులపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి, ఆరోపణ వాస్తవము అని ధ్రువీకరణ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని తల్లాడ తహసీల్దార్ వి.సురేష్ తెలిపాడు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలంటూ తహసీల్దార్‌కి వినతిపత్రం

**కల్లూరు మే5(సూర్య న్యూస్):**



మండల పరిధి చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన 30 మంది మహిళలు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ధర్నా చేశారు. అనంతరం తాసిల్దార్ పులి సాంబశివుడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో అనర్హులకు, ఒకే కుటుంబంలో ఇద్దరు నుండి ముగ్గురుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, అర్హులైన మాకు ఇండ్లు మంజూరు చేయకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనర్హులకు ఇండ్లు మంజూరు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రీ సర్వే చేసి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళలు జంపాల కృష్ణకుమారి, జిల్లెల్ల నాగమణి ,జిల్లెళ్ల జ్యోతి, అందుబాయ్, వెంకటమ్మ, రాములమ్మ, రెడ్డి కృష్ణవేణి, పుప్పాల సత్యవతి పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ ల పట్టివేత

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం బోనకల్ పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం ఇసుక తోలకాలకు ఎటువంటి అనుమతులు లేవు. అయిన ప్పటికీ మండలంలోని బ్రాహ్మణపల్లి, మోటమర్రి రేవుల నుండి గార్లపాడు గ్రామానికి ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా గార్లపాడు వద్ద స్థానిక పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ పొదిల వెంకన్న సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తమ సర్టిఫైడ్ ట్రైనర్ గామోడల్ స్కూల్ లో తెలుగు అధ్యాపకుడు గా పనిచేస్తున్న పరచా వెంకటేశ్వర్లును గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్, లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించడానికి వీరి సేవలను వినియోగించు కునేటట్లు అర్హత కల్పించింది. నెల రోజులపాటు పైన చెప్పిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98 శాతం స్కిల్ అచీవర్ గా గుర్తించామని పేర్కొంటూ ఆదివారం ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేశారు. వివిధ సంస్థలు, వ్యక్తులు మీరు సేవలను ఉపయోగించుకొని ఉత్తమ జాతీయవాదులుగా స్కిల్డ్ పర్సన్స్ గా పెంపొందాలని కోరుకున్నారు.

# రోహ్యాంగాలను దేశం నుండి పంపించండి - బిజేపి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



భారతీయ జనతాపార్టీ పెనుబల్లి మండల శాఖ మండల అధ్యక్షులు బొర్రా నరసింహరావు అధ్యర్యంలో రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు వారి ఆదేశానుసారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నివాసం వుంటున్న రోహింగ్యాలను పాకిస్తానీ బంగ్లాదేశ్ దేశస్తులు లను గుర్తించి దేశ భద్రత దృష్ట్యా వారిని తక్షణమే దేశం విడిచి వెళ్లేలా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తహసీల్దార్ కి, పోలీస్ అధికారి లకు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూధన్, జిల్లా కౌన్సిలర్ ఓరుగంటి రాము, ఎస్సి మోర్చా మండల అద్యక్షులు పేర్ల మహేష్, కోటా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి 'భూ భారతి'

**-ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**



రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఇద్దరు అధికారులతో కూడిన రెండు టీంలు మండలంలోని గార్లపాడు గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ రిజిస్టర్లు దరఖాస్తు దాలకు ఇస్తున్న రశీదులు, ఏ సమస్యపై దరఖాస్తులు వస్తున్నట్లు రెవెన్యూ అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బ ంగా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులలో అభద్రతాభావానికి తావీవకుండా జవాబుదారీతనాన్ని పెంచేందుకు భూభా రతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు. గార్లపాడు గ్రామం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 67 దరఖాస్తులను అధికారులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నరసి ంహారావు, తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, గిర్ధావర్ మైథిలి రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



టేకులపల్లి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు ఈనెల 5 నుంచి 20 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి బి రూపస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ ప్రతి గ్రూపులో 40 సీట్ల చొప్పున ఖాళీలున్నాయని, టెన్త్ పాసైన విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న విద్యా ర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హాస్టల్ సౌకర్యం కుడా కలదు. ఇ వెబ్‌సైట్ ద్వార ఆన్‌లైన్ అప్లికేషన్ చేసుకోగలరు

# ఫార్మర్ రిజిస్ట్రీ రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ








**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలో రైతులకు సోమవారం నుంచి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సూచన మేరకు ఫార్మర్ కార్యక్రమం మొదలుకానుంది .ఈ కార్యక్రమంలో 01.01.2025 నాటికి డిజిటల్ సైన్ అయినా ప్రతి రైతు వారి ఆధార్ కార్డు పాస్ పుస్తకం మరియు ఆధార్ లింకు అయిన ఫోన్తో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ లను సంప్రదించి ఫార్మర్ రిజిస్టర్ హెూటల్లో రైతు గుర్తింపు సంఖ్య ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ కొరకు నమోదు చేసుకోవాలి .ఆధార్ తో దేశంలోనే ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చి ప్రతి రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య యూనికోడ్ నీ కేటాయించాలని కేంద్ర నిర్ణయించింది వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది .భూమి ఉన్న ప్రతి రైతులకు తనకు ఉన్న భూములకు వివరములుతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది ,రెవెన్యూ శాఖ ద్వారా సేకరించి భూమి యాజమాన్య వివరములు రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి కేటాయించడం జరిగింది .ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ





యాజమాన్య హక్కును కల్పించదు, కేవలం రెవెన్యూ శాఖ వద్ద భూ యాజమాన్య వివరాలను ప్రమానికంగా ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది .రాష్ట్ర ప్రభుత్వ సంబంధించిన పథకాలు అయిన రైతు భరోసా ,రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ ఏ రకమైన సంబంధం లేదు .రైతు విశిష్ట సంఖ్యను ఫార్మర్ ఐడి పొందుటకు మీ ఆధార్ మరియు యాజమాన్య పాస్ పుస్తకం ఆధార్కు లింకు వచ్చే చేయబడిన మొబైల్ నెంబర్ తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి సంప్రదించి ఫార్మర్ ఐడి కే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు .ఈ కార్యక్రమం గుర్రాలపాడు, ఎం వెంకటయ్య పాలెం, కస్నా తండా లో జరిగింది .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వ రరావు ,ఏఈఓస్ ఎం శ్రీ కావ్య ఆదర్శ్ ఎండి నజ్మా వి వంశీ వి హిమబిందు పాల్గొన్నారు ఏఈఓస్ ఎం శ్రీ కావ్య ఆదర్శ్ ఎండి నజ్మా వి వంశీ హిమబిందు పాల్గొన్నారు .రైతులందరూ దయచేసి రైతుకి 11 అంకెల గుర్తింపు నెంబర్ కి ఆన్లైన్ నమోదు కార్యక్రమం మండలంలో వివిధ రైతు వేదికలలో మరియు గ్రామపంచాయతీలో నిర్వహించడం జరిగినది .

---

# అక్రమ వలసదారులను గుర్తించండి

## -అధికారులకు వినతి పత్రం అందించిన మండల బిజెపి నాయకులు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు, సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో సత్తుపల్లి తహసిల్దార్, సీఐ కి అక్రమ వలసదారుల విషయమై వినతి పత్రం అందించడం జరిగింది. దేశంలో అక్రమ వలసదారులను గుర్తించి వారి వారి స్వదేశాలకు తిరిగి పంపుతున్న తరుణంలో, సత్తుపల్లి మండలంలో కూడా అనధికారికంగా నివసించే రోహింగ్యాలు, బంగ్లాదేశ్ పాకిస్తాన్ ల నుండి వలస వచ్చిన వారు ఉండే అవకాశం ఉందని, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి సారించి కార్డెన్ సెర్చ్ లాంటివి నిర్వహించి సరైన పత్రాలు లేని అక్రమ వలసదారులను గుర్తించి తిరిగి వారిని వారి వారి దేశాలకు పంపించ ాలని దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ తరహా సెర్చ్ జరుగుతుందని. వేల సంఖ్యలో అక్రమ వలసదారులు బయటకు వస్తున్నారని స్థానికంగా కూడా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రెవెన్యూ మరియు పోలీస్ శాఖకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి అక్రమ వలసదారులను గుర్తించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జోనల్ గడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి, షేక్ రహంతుల్లా, పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్, చీకటి వసంతరావు, ఏబీవీపీ నాయకులు మందా శివ, యువ మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో గిరిజనుల ప్రాణాలు తీసే ఆపరేషన్ కగార్ ఆపాలి

**సింగరేణి సూర్య మే డే న్యూస్**





సింగరేణి(కారేపల్లి మే5)మండలంలోని నాన్న తండాలో ముఖ్య భావిస్తూ వర్ధంతి సందర్భంగా భూక్య వీరభద్ర మాట్లాడుతూ...మావోయిస్టుల అంతం పేరుతో గిరిజనుల ప్రాణాలు తీసే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ ను ఆపాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు.పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ భూక్య బావ్ సింగ్ మూడో వర్ధంతి సభ నాను నగర్ తండాలో పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు అధ్యక్షతన జరగగా భూక్య వీరభద్రం మాట్లాడుతూ..మావోయిస్టుల అంతం పేరుతో గిరిజనులను తమకు ప్రాణపదమైన అడవి నుంచి వెళ్ళగొట్టి అటవీ సంపదను,ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని వ్యూహంలో భాగమే ఆపరేషన్ కగార్ ని విమర్శించారు.అటవీ హక్కుల చట్టాన్ని గిరిజనులకు ప్రత్యేకమైన 1/70 చట్టాన్ని కాలరాసే విధంగా నకిలీ గ్రామసభలు పెట్టి బెదిరించి పీసా చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనుల పట్ల,మహిళల ను అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని,మావోయిస్టుల సమస్యను సామాజిక సమస్యగా కాకుండా శాంతి భద్రతల సమస్యగా చూడటం దుర్మార్గమని దీనికి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి వస్తుందని అటవీ హక్కుల చట్టం అమలు జరపకుండా అటవీ రక్షణ నిబంధనల చట్టం పేరుతో గిరిజనులను మోసం చేస్తుందని పేర్కొన్నారు.సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు జరపకపోగా లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నదనీ తాగు, సాగు నీరు సమస్య, కరెంటు, రేషన్ కార్డులు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేరు గొప్ప ఊరు దిబ్బ మాదిరి రాష్ట్రంలో పాలన కొనసాగుతున్నదని దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు.జెండాను భూకే వీరభద్ర ఆవిష్కరించారు.ఈ వర్ధంతి సభలో పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లబోయిన కొండలరావు,అజ్మీర శోభన్ బాబు, మన్యం బ్రహ్మయ్య, భీమ,భూక్య హరిచందర్,భూక్య సైదులు,మాజీ సర్పంచ్ రామ్ జీ,హర్జ,రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**




ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని, ఏదులాపురం కు చెందిన బుడిగం వెంకటేశ్వర్లకు రూ.38 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్డు లోని సిపిఐ కార్యాలయం వద్ద లబ్ధిదారుడికి సోమవారం అందజేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ.. ఆసుపత్రి చికిత్స కోసం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరు అయింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్ , వెంపటి రాము, మేళ్లచెరువు రవి , నారా పొంగు యాకూబ్, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, పొన్నెకంటి రమేష్, రెబ్బగొండ్ల గోపి తదితరులు ఉన్నారు.

# ఘనంగా నిఖిల్ జన్మదిన వేడుకలు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 5 :**
వేసవిలో ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలనే మానవతా దృక్పథంతో ఎలక్ట్రీషియన్ జొన్నలగడ్డ సురేష్, మాధవి దంపతుల కుమారుడు చిరంజీవి జొన్నలగడ్డ నిఖిల్ జన్మదిన వేడుకలను శాంతినగర్ లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అందులో భాగంగా పట్టణంలో గల ఆర్ టీ సీ బస్టాండు నందు సోమవారం నిఖిల్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను వారు కుటుంబ సమేతంగా ఆర్టీసీ సిబ్బందికి ఈ సందర్భంగా నిఖిల్ కుటుంబ సభ్యులకు ఆర్ టీ సీ టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున జొన్నలగడ్డ నిఖిల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నికిల్ జీవితంలో ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మజ్జిగ దాత అయిన జొన్నలగడ్డ సురేష్-మాధవి దంపతులకు వారి కుటుంబ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కండక్టర్ ఆనంద్ ఆర్టీసీ సిబ్బంది వెంగల వెంకటేశ్వర్లు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపి వేయాలి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ఇండోస్ కార్పొరేట్ సంస్థ పేద, ప్రజల జీవితాలతో, పశుపక్షాదుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు డిమాండ్ చేశారు. స్థానిక లంకపల్లి గ్రామంలో పేద గిరిజన దళితులు నివాసం ఉంటున్న నివాస గృహాల మధ్యలో కార్పొరేట్ సంస్థ సెల్ టవర్ నిర్మాణం చేయటానికి ప్రయత్నం చేయటం పేద ప్రజల జీవితాలతో, పక్షాదుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్రావు అన్నారు. ప్రజల ప్రాణాలుకు హాని కలిగించే సెల్ టవర్ ను తక్షణమే క్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం సంఘాల, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా, ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్వో గంటా ప్రతాప్ వినతి పత్రం అందజేసారు. తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడతామని, సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, సండే సత్యం, లంకపల్లి గ్రామ ప్రజానీకం ఎస్ కే కాసింబి, ఎస్.కె రాజి, ఎస్. కృష్ణ, ఎస్ కే. దుర్గా బి, రాణి, కే. నాగరత్నం, ఎస్ శేఖర్, మౌలాలి, కే నాగేశ్వరమ్మ, జాన్వి, సైదాబీ, మస్తాన్వలి, ఎస్కె అబ్దుల్లా, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతంగా ఆలోచించి, ఉన్నత శిఖరాలను అధిరోహించండి...

**-ఐదుగురు స్టూడెంట్స్‌కి మీ...పరిజ్ఞానాన్ని పంచి ఉన్నతులను చేయండి..**
**-అడిషనల్ కలెక్టర్ శ్రీ జను ఆదర్శంగా తీసుకొని చదవండి..**
**-చాలా శ్రమ చేస్తేనే ఇంత దూరం వచ్చారు.. పెద్ద ఆశలు పెట్టండి..**
**మమ్ములను విష్ చేయండి...బ్లెస్ చేయండి... గైడ్ చేయండి.. మీరే మాకు రోల్ మోడల్..అంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో స్టేట్ ర్యాంకర్స్..**
**-మేము రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థలో సభ్యత్వం పొందామని జిల్లా కలెక్టర్ వివరించిన విద్యార్థులు..**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి... విద్యతో పాటు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.. ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాలలో వెలువడిన స్టేట్ క స్టేట్ టాపర్స్ లతో జిల్లా కలెక్టర్ కాసేపు ముచ్చటించారు.. భవిష్యత్ లో మీరు.. ఏమీ కావాలనుకుంటున్నారని జిల్లా కలెక్టర్ వారి మాటల్లోనే అడిగి తెలుసుకున్నారు.. అదేవిధంగా మీరు ఎంతగానో శ్రమ చేస్తే కానీ ఈ స్థాయికి రావడం జరిగిందని, ప్రస్తుతం విద్యలో వెనుకబడిన విద్యార్థులకు విద్యా మెళకువలను.. నేర్పుతూ ఐదుగురు విద్యార్థులను చైతన్యవంతులను చేసి మరల తన వద్దకు వచ్చి ఆ ఐదుగురిని స్టూడెంట్స్ ను తనకు చూపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజను మీరు ఆదర్శంగా తీసుకొని విద్యా రంగంలో మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థలో తాము సభ్యత్వం పొందామని, తమను విష్ చేయండి... బ్లెస్ చేయండి... గైడ్ చేయండి... మీరే... మాకు.. రోల్ మోడల్... అంటూ... జిల్లా కలెక్టర్ తో విద్యార్థులు సంభాషించారు.. విద్యార్థుల సంభాషణలకు జిల్లా కలెక్టర్ మంత్ర ముగ్ధులయ్యారు... ఏ.రంగంలో నైనా కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటేనే సాధ్యమవుతుందని, మీరు కన్న కలలను సహకారం చేసుకునేందుకు శ్రమించాలని కోరారు..రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముగ్గురు టాపర్స్ భువన శ్రీ, శిరీష, శ్రీజలను శాలువాతో సత్కరించి వారిని ఆశీర్వదించారు.. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి....

**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథ పాలెం మండలానికి చెందిన సిహెచ్. కార్తిక్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పాన్సేకల్ లో 2023-24 విద్యా సంవత్సరంలో సి.ఎస్.ఈ. బ్రాంచ్ నందు చేరానని, అనివార్య కారణాలవల్ల చదువు ఆపివేసినప్పటికీ నా సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా నాలుగు సంవత్సరాల ఫీజు తీసుకురమ్మంటున్నారని, తన విద్యా సర్టిఫికెట్స్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ళ గ్రామానికి చెందిన కే. శైలజ తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ మండలం ఎంపీడీవోకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం అర్బన్ రామన్నపేటకు చెందిన ఎస్.కే. నాగుల్ మీరా తనకు బ్యాడ్జి లైసెన్స్ హెవీ లైసెన్స్ ఉన్నాయని, ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వెలుగు మట్ల రెవెన్యూ గొల్లగూడెం గ్రామస్తులు తమ గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో నేడు మంత్రి పొంగులేటి పర్యటన..

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ, పౌరసమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రకటించారు. ముందుగా ఉదయం 10గంటలకు కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం 10.30గంటలకు మల్లేపల్లి గ్రామం, 11గంటలకు జక్కేపల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం పాలేరు గ్రామంలో పాలేరు-అశ్వరావుపేట రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి నేరుగా కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగే పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరుకానున్నారు.

**ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ లో పర్యటన**
కూసుమంచి మండలంలో పర్యటన అనంతరం సాయంత్రం 4.20గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు గ్రామంలో సీసీ. రోడ్లకు శంకుస్థాపన చేయనున్న మంత్రి పొంగులేటి, అనంతరం ఏదిలాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడే లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదిముభారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. అనంతరం సాయంత్రం 5.30గంటలకు ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, సాయంత్రం 6గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీలోని కరుణగిరి వద్ద ట్రాఫిక్ సిగ్నల్, వీది లైట్ల ఏర్పాటుకు శంఖుస్థాపన చేయనున్నారు. కావునా వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతులు ఆందోళన

**- రోడ్డుపై బైఠాయించిన రైతులు స్తంభించిన ట్రాఫిక్....**
**- ఏపిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 5 :**
కల్లూరు పట్టణం ప్రధాని రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి, ధాన్యం కొనుగోలు చేయాలంటూ ధర్నా చేశారు. పుల్లయ్య బంజర శివాలయం ఆవరణంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం కొనుగోలు జరగడం లేదని, ఆరుగాలం పండించిన పంట అకాల వర్షాలకు తడిసి నష్టం వాటిల్లుతుందని ఐకెపి సెంటర్ నిర్వాహకులు నిర్లక్ష్యం వల్ల చేతికి వచ్చిన పంట నేలపాలు అవుతుందని, ఆర్థికంగా నష్టపోతున్నామంటూ అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు సోమవారం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.ఐకెపి అధికారుల నిర్లక్ష్యం వల్ల, ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. దాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్న ఐకెపి ఎపిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.తరుగు పేరుతో రైతులను నిలువునా దోచుకుంటున్నారని, క్వింటాకు 6 కేజీల పైన తరుగు తీస్తున్నారని రైతులు వాపోయారు. అకాల వర్షంతో వడ్లు తడుస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి వడ్లు కాంటాలు వేసి, లారీలు సప్లై చేసి, ధాన్యం ఎగుమతి చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై హరిత ధర్నా జరుగుతున్న ప్రదేశానికి వచ్చి ఆర్డీవో తో రైతు సమస్యలపై మాట్లాడి, సమస్య పరిష్కారం అయ్యేందుకు రోడ్డుపై బైఠాయించొద్దని ఆర్డీవో ఆఫీస్ కి వెళ్లి మాట్లాడాలని రైతులకు చెప్పి ధర్నా విరమించేలా చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సుబ్బారావు, కిష్టం శెట్టి నరసింహారావు, వికృతి శివరామ కృష్ణ, కురివేల కృష్ణ మాచారి, రంగు రవి, పెద్ద బోయిన శివకృష్ణ, మాడిశెట్టి విజయ్,కిష్టంశెట్టి నరసింహారావు, బుర్రి వెంకటరామయ్య, నీలం అంజయ్య, పుల్లయ్య బంజర ఐకెపి సెంటర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
2025 పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సోమవారం కృషివిజ్ఞాన కేంద్రం వారు నిర్వహించు "రైతులవద్దకు శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషిఫలితంగా ఈ ఫలితాలు సాధించినట్లు త్రివేణి –కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత గొల్లపూడి జగదీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్ తెలిపారు.ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన చదువుల వలన ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని దీనికి త్రివేణి పాఠశాల కృషిఫలితమే అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు మరిఎన్నో సాధించాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ విజయాలు వచ్చినప్పుడు పొంగిపోకుండా విజయాన్ని నిరంతర ప్రవాహంవలె కొనసాగిస్తూ విజయాలు సాధించాలని తెలిపారు. భద్రాది కొత్తగూడెంలో త్రివేణి పాఠశాలకు సంభందించిన ఎస్.ఎస్.సి. పరీక్షకు హాజరైన విద్యార్థులకు 600 గాను 593 మార్కులు ఆర్. రిషికశ్రీ, 586 మార్కులు వై. హనూజ %ఁ% బి. మనస్వి, 583 మార్కులు పి.సాత్విక,



581 మార్కులు ఎస్.దీపాహస్మిత, భద్రాది కొత్తగూడెంలో త్రివేణి విద్యార్థులు 590 దాటిన విద్యార్థులు 1, 580 దాటిన విద్యార్థులు 5గురు, 570 దాటిన విద్యార్థులు 16 మంది, 560 దాటిన విద్యార్థులు 28 మంది, 500 దాటిన విద్యార్థులు 174 మంది విద్యార్థులు సాదించారని జి.పి.ఎ అయిన మార్కులలోనైన త్రివేణి విద్యార్థులే మందంజలో ఉంటారని గొల్లపూడి జగదీష్ తెలిపారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులపట్ల త్రివేణి డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వై.వి.సురేష్, శ్రీనివాస్ సింగ్ అభినందనలు తెలియజేసారు.

# సహచరుడికి బాసటగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**వైరా టౌన్(సూర్య న్యూస్ )**
మండల పరిధిలోని రెబ్బవరం జిల్లా పరిషత్ పాఠశాల 10 వ తరగతి 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థులు,శాస్త్ర చికిత్స చేయించుకున్న తమ సహచరుడు నోముల రవికుమార్ కు రూ 55 వేల రూపాయలు చెక్ అందించి బాసటగా నిలిచారు. వృత్తి రీత్యా కృష్ణా జిల్లా,నందిగామలో స్థిరపడ్డ రవికుమార్ కుడి చేయి గత ఏడాది గానుగ మిల్లులో పడి, చేతి ఎముక నాలుగు చోట్ల విరగటంతోపాటు, చేతి నరాలు సైతం దెబ్బ తిన్నాయి. ఈ నేపథ్యంలో అతనికి మళ్ళీ శాస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. ఇటీవల అతని కుడిచేతి నరాలకుగాను ఎపి రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఒప్రవేటు ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స నిర్వహించారు. అందుకు గాను పెద్ద మొత్తంలోనే ఖర్చు అయ్యింది. శాస్త్ర చికిత్స చేపించుకొని,కష్టాల్లో ఉన్న తమ సహచరుడికి,కొంతైనా ఆర్థిక చేయుత అందించాలనే సంకల్పంతో, 10.వ తరగతి పూర్వ విద్యార్థులంతా కలిసి రూ 55 వేల రూపాయలు సమకూర్చారు. అట్టి మొత్తానికి సంభందించిన చెక్ ను సోమవారం వైరా పట్టణంలో బాధితుడు రవికుమార్ కు అందించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు



బాధితుడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని, తామున్నామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలబోయిన.నరసింహారావు, సీనియర్ పాత్రికేయులు ఎస్.కె.ఇబ్రహీం, కస్తాల.వినోదలక్ష్మి, బండారు.జ్యోతి, మేడగాని.కిరణ్ కుమార్, పల్లపోతు.రవికుమార్, కేసా.వెంకటగురునాధం పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

## – ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి,మద్దినేని స్వర్ణ కుమారి

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. 113మంది లబ్దిదారులకు సుమారు రూ. 40లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు.






నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

# ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించిన రెవిన్యూ సిబ్బంది

## –హెచ్చరిక బోర్డు ఏర్పాటు,–తాసిల్దార్ స్వాతిబిందు
## –ప్రభుత్వ భూమిలో ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–**
మండల కేంద్రంలో ప్రధాన రహదారికి ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 264/ఆ రెండు కుంటల భూమిలోని కొంత భాగాన్ని ఆక్రమణదారులు ఆక్రమించారు. ఆక్రమించిన ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ వేసి రేకుల షెడ్డు నిర్మించగా సమాచారం తెలిసిన జూలూరుపాడు రెవిన్యూ అధికారులు సోమవారం పోలీసుల సహకారంతో ఫెన్సింగ్,రేకుల షెడ్డును తొలగించారు.ఆ భూమిలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసారు. జూలూరుపాడు మండల తహశీల్దార్ స్వాతి బిందు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమణలను తొలగించామని తెలిపారు. ప్రభుత్వ భూములలో ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఆర్ఐ సిహెచ్ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# ఇంఫాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా పర్సా వెంకటేశ్వర్లు

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన పర్సా వెంకటేశ్వర్లు(పివి) ఇంఫాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆదివారం ఖమ్మం లో నిర్వహించిన రీజినల్ త్రీ ట్రైనర్స్ క్యాంప్లో ఆ సంస్థ ప్రతినిధులు అవార్డు అందజేశారు. విద్యార్థుల కెరియర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్ లైఫ్ స్కిల్స్, వయోజనలో వృత్తిపరమైన, వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించడానికి వీరు సేవలను వినియోగించుకునేటట్లు అర్హత కల్పించారు. నెలరోజులపాటు శిక్షణ ఇచ్చిన అంశాలలో 98 శాతం స్కిల్ అచీవ్మెంట్ గుర్తించి అవార్డు అందజేశారు. మండల వాసికి ఈ అవార్డు రావడంతో ఆయనను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఇల్లందులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## –8 మంది అరెస్ట్ ఒకరి పరారీ

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**
ఇల్లందు మండలం ముకుందపురం గ్రామపంచాయతీలోని ఒడ్డుగూడెం పెంకు ఫ్యాక్టరీలో ఆదివారం రాత్రి పేకాట స్థావరంపై ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ దాడి చేశారు. ఈ పేకాట ఆడుతున్న ముద్దాయిల వద్ద నుండి సుమారు రూ 45 వేల నగదు, సెల్ఫోన్, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. పట్టుబడిన వారిలో మహబూబాబాద్, ఇల్లందు మండలాలకు చెందిన వారున్నారు.

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి

**-నాయి బ్రాహ్మణులకు రుణాలు రాయితీలు కల్పించాలి**

**-కులవృత్తులను కాపాడాలి.**

**-నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి**

**-నాయి బ్రాహ్మణుల ప్రదర్శన అంబేద్కర్ కు వినతి పత్రం వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన.**

**-అసిస్టెంట్ కలెక్టర్ కు వినతి పత్రం,-ధర్నా చౌక్ లో సభ.**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే మూసి వేయాలని , నాయి బ్రాహ్మణుల ను వృతి భివృద్ధి పరంగా రుణాలు , రాయితీలను అందజేయాలని , దెబ్బతింటున్నవృత్తులను కాపాడాలని కోరుతూ ఖమ్మం నగరంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి , ధర్నా చౌక్ లో నిరసన సభ తలపెట్టారు . అంతకుముందు పెవిలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ ల వ్యవస్థకు వ్యతిరేకంగా కటింగ్ చేస్తూ వినూత్న నిరసన ప్రకటించారు . అనంతరం ధర్నా చౌక్ లో జరిగిన నిరసన సభ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం అధ్యక్షులు ఎలమందల జగదీష్ నాయి మాట్లాడారు. వేలాది మంది నాయి బ్రాహ్మణులు శతాబ్దాల నుండి కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని , కార్పొరేట్ సెలూన్ల కారణంగా వారి జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి పై వారికే పేటెంట్ హక్కు కల్పించి , ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. అదేవిధంగా వృత్తిదారులకు రుణాలు , రాయితీలు కల్పించాలి , పదిలక్షల రూపాయల మేరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడి దారులు , కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెలూన్లను మూసి వేసేవరకు పోరాటం ఆగదని తెలిపారు. ధర్నాకు సిపిఐ , టిఆర్ఎస్ , బిజెపి , ప్రజా పంథా మాస్ లైన్ వంటి పార్టీలతోపాటు వివిధ కుల ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని , మద్దతు ప్రకటించారు. బిజెపి నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వారి కులవృత్తిపై వారికే పేటెంట్ హక్కు ఉండే విధంగా తమ పార్టీ కృషి చేస్తుందని హామీని ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ మేడిన్ ఇండియా , మేకింగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చే పా లకులు నాయి బ్రాహ్మణుల కులవృత్తి దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతు , సహకారం ఉంటుందన్నారు. సిపిఐ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ సకల కుల వృత్తులను దెబ్బతీస్తుందని , కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఏ సమయములోనైనా సంఘీభావం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. చాకలి ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కొత్తకొండ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు మరి ఎలాంటి వృత్తి పన్నులు లేని కారణంగానే అగ్రవర్ణాలు సైతం నాయి బ్రాహ్మణ కులవృత్తిపై దృష్టి సారించి , కార్పొరేట్ స్థాయి సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి అంటే మనం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కులవృత్తుల ఫెడరేషన్లకు నిధులు ఇచ్చి ఆయన వృత్తులపై ఆధారపడ్డ నిరుపేద వర్గాలను ఆదుకోవాలని కోరారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా నాయి బ్రాహ్మణులు సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీలు , బూర్జువ





సంఘాలు మన సమస్యలు పరిష్కరించవని గమనించాలన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో నేపథ్యంలో అన్ని రకాల కుల వృత్తులు దెబ్బ తిన్నాయని , మిగిలిన వృత్తుల పరిరక్షణకు కుల ప్రజా సంఘాలతో పాటు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబాబాద్ కు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ దిశా నిర్దేశం చేసే ఖమ్మం నుండి ఇలాంటి ఉద్యమం మొదలుకావటం అభినందనీయమని , దీనిని రాష్ట్రస్థాయిలో విస్తరింప చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత నాయి బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి కి పూలమాలలు వేసి , ప్రార్ధన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి నాయి బ్రాహ్మణుల డిమాండ్ల తో రూపొందించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు , ఆయా సంఘాల నాయకులు డాక్టర్ శీలం పాపారావు , సన్నె ఉదయ ప్రతాప్ , ఆవుల అశోక్ , సామాజికవేత్త కొత్తపల్లి రవి ( హైదరాబాద్ ) జిల్లా నాయకులు నగర నాయకులు మండల నాయకులు సంఘ సభ్యులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## పాకిస్తానీయులు భారత్‌ను వీడాలి

**-తహసీల్దార్ కి వినతి అందించిన బిజెపి పార్టీ శ్రేణులు**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

పేహాల్గంలో భారతీయులపై ఉగ్రవాదులు దాడికి సహకరించిన పాకిస్తాన్ లు భారత్ ను స్వచ్ఛందంగా వీడాలని భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఆపార్టీ మ%శీ%డలాద్యక్షులు కవిడ మురళీకృష్ణ అధ్యక్షతన చేపట్టిన ర్యాలీ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బండారు నరేష్ పాల్గొని మాట్లాడుతూ పాకిస్తాన్ జాతీయుల వల్ల దేశ భద్రతకు ముంపు వాటిల్లే ప్రమాదం వుందని మీరు హిందువుల!ముస్లింలా అంటూ తెలుసుకొని పేహాల్గం ఉగ్రదాడిలో 26మంది భారతీయులను కాల్సి చంపిన జంగతన ప్రతి నిత్యం భారతీయుల కళ్ళలో కనిపిస్తుందని దేశంలో అక్రమంగా చొరబడి జీవిస్తున్న పాకిస్తానీయులను పంపించాలని కోరుతూ ముందుగా తహసీల్దార్ కార్యాలయంలో వద్దకు చేరుకున్న బిజెపి పార్టీ శ్రేణులు తహసీల్దార్ రాము కి, ఎస్సై కి వినతిపత్రం అందించారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు తిప్పతి మల్లిఖార్జున్, తుప్పతి నరేష్,యాస బాలకృష్ణ,రాంబాబు, సత్యనారాయణ,రాజేష్,శంకర్,నాగార్జున పాల్గొన్నారు.

## అక్రమంగా నివసిస్తున్నవలసదారులను పంపించేయాలి

**- సీపీ, జిల్లా అడిషనల్ కలెక్టర్లకు బిజెపి వినతి**

**-కార్టన్ సెర్చ్ నిర్వహించి జల్లెడపట్టాలి**

**- జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**


జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వలసదారులను గుర్తించి వారివారి దేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోలీసుశాఖతో పాటు పరిపాలనశాఖలకు వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీసు కమిషనర్ కార్యాలయాలకు వెళ్లిన బిజెపి శ్రేణులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్ధతుతో దేశంలో అక్రమంగా ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతాల్లో ఉగ్రదాడికి పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన బాధాకరమన్నారు. ఆ దాడితో దేశం స్తంభించిందని, ఉగ్రచర్యలను తిప్పికొట్టేందుకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే పలు కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు రక్షణ శాఖకు పలు బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వలసదారులను చేధించి వారి దేశాలకు పంపించాలని చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న ఇతర దేశాలకు చెందిన వారిని కార్టన్ సెర్చ్ నిర్వహించి గుర్తించాలని కోరారు. హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు నెంబర్ 25022/28/2025%-%ఎఫ్.ఐ, ఫారినర్స్ యాక్ట్‌లను పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని




డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవీ.రమేష్, శీలం పాపారావు, గంటేలా విద్యాసాగర్, పాలేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ నున్నా రవి కుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మధిర అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ పెరుమాళ్లపల్లి విజయరాజ్, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, త్రీటౌన్ అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి, రూరల్ మండల అధ్యక్షుడు జాటోత్ మధు నాయక్, నాయకులు రుద్ర ప్రదీప్, అత్తి విజయారెడ్డి, దొడ్డా అరుణ, మందా సరస్వతి, వీరవెల్లి రాజేష్ గుప్తా, రవి రాథోడ్, రవీందర్, యుగంధర్, ఆర్‌వీఎస్.యాదవ్, శాసనాల సాయిరాం, పసుమర్తి సతీష్, దార్ల శంకర్, పి.జనార్దన్, పాలెపు రాము, మార్తి వీరభద్రప్రసాద్, టి.భద్రం, డి.దాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాటు అసమర్థత పాలన సాగించిన బీఆర్ఎస్





### -ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేని మీరా మాట్లాడేది

### -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బీఆర్ఎస్ పదేళ్ల పాటు అసమర్థత పాలన సాగించిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు.మండలం లోని కోరట్లగూడెం లో కాంగ్రెస్ సేవా దళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు నివాసంలో సన్న బియ్యం తో అందరితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రజాపాలన నడుస్తుందని అన్నారు. పదేళ్ల పాటు అసమర్థత పాలన సాగించిన బీఆర్ఎస్ విమర్శించటం హాస్యస్పదంగా ఉందని అన్నారు.ఇప్పుడు ఉన్నది పేదల ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేస్తుందని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్రం సహకరించకపోయినా కొట్టాది రూపాయలు తో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కోటి మందికి సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. రేషన్ కార్డులను త్వరలోనే అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వంకు కలిగేలా ఇందిరమ్మ పాలన ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ... నిన్ను చెప్పిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలు తిప్పికొట్టాలని సూచించారు.16 నెలల్లో అనితర సాధ్యమైన పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం రాయల నాగేశ్వరరావు జన్మదిన వేడుకల సందం ర్భంగా కేక్ కట్ చేశారు.రాయల పుట్టినరోజు సందర్భంగా బొకేల్ అందిం చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్. నాయకులు విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కుక్కల హనుమంతరావు,కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజని,యడవల్లి నాగరాజు,జెర్రిపోతుల సత్యనారాయణ, మార్తి కోటి,గడ్డిగుండ్ల విజయ్, కణతాల లీలావతి ,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే టిడిపికి బలం



పుచ్చకాయల సత్యనారాయణ టిడిపి మండల అధ్యక్షులు

### -టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా పుచ్చకాయల సత్యనారాయణ ఏకగ్రీవం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

సంస్థాగత నిర్మాణమే టిడిపి పార్టీకి బలం అని టిడిపి మహబూబాద్ పార్లమెంటరీ ఇంచార్జి కొండపల్లి రామచందర్ రావు, రాష్ట్ర మాజీ కార్యదర్శి సుతారపు వెంకట నారాయణ, ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ్డ వంశీ లు అన్నారు. మండల పరిధిలోని కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు టిడిపి పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో టిడిపి మద్దతు ఇచ్చే పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. టిడిపి పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసే జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి పార్టీ బలం నిరూపించాలని అన్నారు. ప్రతి కార్యకర్త కు టిడిపి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థగత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. మండల కమిటీ అనంతరం గ్రామ కమిటీలు నిర్మాణం ఏర్పాటు చేసుకొని పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం మండల పార్టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కొమ్మిన్ని సత్యనారాయణ,మాజీ అధ్యక్షులు హరినాయక్, మండల నాయకులు ములకలపల్లి నాగేశ్వరరావు, తోటకూరి ఉపేంద్రావు, సుందర్, పేరసాని ప్రసాద్, బొల్లు రాఘవయ్య, పుచ్చకాయల రామకృష్ణ, గోకర ఉపేందర్, చెరుకుపల్లి నరసింహారావు, చైతన్య, దేవేందర్ నాయక్, జక్కంపూడి ఉపేందర్, సోమనబోయిన మల్లికార్జున్, మాధవరావు, ఎల్లంకి నవీన్, రాంబాబు, జానయ్య, నాగయ్య, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ వాసికి గద్దర్ ఐకాన్ అవార్డు

### - స్పీకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బాలు కాంపల్లి

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**





హైదరాబాద్ బిర్లా సైన్స్ భాస్కర్ ఆడిటోరియంలో జరిగిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ అరుణ ఉపాదృష్ట ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో " గద్దర్ ఐకాన్ అవార్డు "ను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంకి చెందిన కవి,గాయకుడు బాలకృష్ణ అలియాస్ బాలు కాంపల్లి స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు.బాలు కాంపల్లి ఉద్యమ పాట లు జానపద పాటలు రాస్తూ పాడుతూ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాడు. తెలంగాణనే కాకుండా ఆంధ్రప్రదేశ్,చతీస్ గడ్,కర్ణాటక,ఢిల్లీ,ముంబైయి రాష్టాలలో కూడా తన బృందంతో ప్రదర్శనలు ఇచ్చాడు.గల్ఫ్ దేశాలకు వెళ్ళి మోసపోయి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న మహిళల పై పాటలు,బతుకమ్మ పాటలు,జానపద పాటలు,పొలిటికల్ పాటలు,అభ్యుదయ పాటలు రాస్తూ రచయితగా రానిస్తున్నాడు. బాలు కాంపల్లి.హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ . తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ విమలక్క . వేగుగోపాలాచారి గారు. సంస్థ చైర్మన్ అరుణ అశోక్ చేతుల మీదుగా గద్దర్ ఐకాన్ అవార్డు అందుకోవటం జరిగింది. బాలు కాంపల్లి గద్దర్ అవార్డ్ రావటం పట్ల.ఉమ్మడి ఖమ్మం జిల్లా కవులు కళాకారులు మరియు రెడ్డిగూడెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

### -ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ద్వేయ మని పేద ప్రజలకు అండగా ఉంటామని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి రైతు వేదికలో , సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని అందిన కాడికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు దోచుకుని తిన్నారని ఆరోపించారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరకు పోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం రూపొందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి , ఎస్సై సాయి కుమార్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ డి హనుమంతరావు, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గబ్రూ నాయక్, బావ్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తే అహ్మద్, మాజీ ఎంపీపీ జే లక్ష్మణ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్య నారాయణ,ఆర్ గోపిరెడ్డి, చల్లా మల్లయ్య. యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# అంత్య దినములలో అపారకరమైన కాలము వచ్చును

### -జాగ్రత్తగా ఉండి జీవిత ప్రయాణం కొనసాగించాలి

### -దైవ వర్తమానికులు. పాస్టర్.డేవిడ్ రాజు.వడ్లముడి.ఖమ్మం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




అంత్య దినములలో అపాయకరమైన రోజుల్లో ఉన్న నీవు నేను దేవునికి నమ్మకస్తులమై ఉండాలని దైవ వర్తమానికులు పాస్టర్ వి డేవిడ్ రాజ్ వాక్య సందేశాన్ని అందించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామంలో స్థానిక సంఘ కాపరి పాస్టర్ వి విల్సన్ ఆధ్వర్యంలో జరిగిన మూడు రోజుల సువార్త సభల్లో సంగీత వాయిద్యాలతో చక్కని పాటలు పాడి ప్రభువుని ఆరాధించారు.అనంతరం దైవ వర్తమానికలు పాస్టర్.వి.డేవిడ్ రాజు వాక్య సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ సభ్యులు, విశ్వాసులు ప్రజలు తదితరులు పాల్గొని వాక్య సందేశాన్ని ఆలకించారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి రైతు చేయించుకోవాలి..

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండలంలోని అన్ని క్లస్టర్లలో రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత రైతులను కోరారు. సోమవారం కూసుమంచి రైతువేదికలో వ్యవసాయాధికారిణి రామాదుగు వాణితో కలిసి ఆమె ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ప్రతిరైతు రైతుగుర్తింపు కార్డు కొరకు నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి రోజు సోమవారం మండలంలోని నాయకన్ గూడెం, కూసుమంచి, పాలేరు, పోచారం, జక్కేపల్లి, నేలపట్ల, జీళ్లచెరువు, చేగొమ్మ గ్రామాలలో ఈ కార్యక్రమం మొదలైందని తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం పథకాలకు ఈ గుర్తింపు సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటామని తెలిపారు. రైతులు తమ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ లింకైన వివరాలు తీసుకుని రావాలని తెలిపారు. ఈ ప్రక్రియ ఏఈవో ద్వారా అన్ని గ్రామాలలో నిర్వహించబడుతుందన్నారు. అనంతరం ఏవో వాణి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వేసవి దుక్కులు చేసుకోవడం వల్ల



కలిగే లాభాలు, భూసార పరీక్షల ఆవశ్యకత, విత్తనాల కొనుగోలు తదితర అంశాలగురించి రైతులకు అవగాహన కలిగించారు. అనంతరం నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సౌమ్య, ప్రియాంక, రవీందర్, వంశీకృష్ణ, సాయిరాం, నవీన్, రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

# దేశంలో పాకిస్తానీలను బహిష్కరించాలి

## -బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్




భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలను బహిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాకిస్తాన్ మద్దతు ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు కాశ్మీర్ లో పహల్గామ్ లో క్రూరమైన దాడి కి పాల్పడి 26 మంది ప్రాణాలను తీశారని అన్నారు.ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులను ప్రోత్సాహించే సంస్థలు లేదా దేశాలను బహిష్కరించాలని కోరారు. వెంటనే పాకిస్తానీలను పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు ,దుర్గారావు, ఎలిగేటి నరసింహారావు, తొగాటి నాగాచారి, కళ్యాణం నాగేశ్వరరావు, నాగసాయి వెంకటేష్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన నిర్ణయాలు

## - సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వండి

## -ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

వైరా సూర్య మేజర్ న్యూస్:-




ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సైదులు అన్నారు.సోమవారం "నేటి దినపత్రిక సూర్య " లో "కాసుల కోసం కాన్పులు వ్యాపారం" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన సంబంధిత శాఖ జిల్లా అధికారుల ఆదేశాలతో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ వైరా మండలంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఒకటైన మురళీకృష్ణ హాస్పిటల్ ను రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి ఓటి అసిస్టెంట్స్,క్వాలిఫైడ్ నర్సులతో అర్హత ఉన్న వైద్యులు మాత్రమే వైద్యం చేయాలని,సాధారణ ప్రసవాళ్ళకే ప్రాధాన్యం ఇవ్వాలని, సాధారణ ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

# రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల పుట్టినరోజు

## -హాస్పిటల్ లో రోగులకు పాలు,పండ్లు,బ్రేడ్ పంపిణీ

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లు వెంకన్న,రాయపూడి నవీన్,నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు,రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, లక్కం ఏడుకొండలు, గట్టికుండ్ల విజయ్,కడియా నరేష్, గొలుసు పవన్, మల్లయ్య,కొడిరెక్క వినోద్, అనంతు సత్యనారాయణ, ముక్కంటి,సాయినవీన్ తదితరులు పాల్గొన్నారు

# సహజ సిద్ధమైన మామిడి పండ్లను విక్రయించాలి.....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -కొనుగోలుదారులకు కార్బోరేహిత మామిడి పండ్లను అందించాలి.

## -ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని మామిడి పండ్ల స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం (సూర్య బ్యూరో):

రైతులు, వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం నగరం లోని పెవిలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా స్టాల్ ను జిల్లా సందర్శించారు. స్టాల్ లో ఉంచిన పలు రకాల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాకులు బాణోత్ లక్ష్మణ్ నాయక్ తో కలెక్టర్ ముచ్చటించారు. గత 13 సంవత్సరాలుగా మామిడి పండ్లను నేరుగా అమ్ముతున్నానని, ముందుగా ఒకడిగా మొదలు పెట్టి నేను 10 మందికి పని కల్పించి వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. ప్రజల నమ్మకం తో కార్బైడ్ రహిత పండ్లలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పలు రకాల మామి పండ్లలను అమ్మడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ చొరవతో ప్రత్యేకంగా రోటరీనగర్ లో మామిడి పండ్ల మార్కెట్ రావడం తో అక్కడ కూడా ఒక స్టాల్ ఏర్పాటు చేశామని రైతు లక్ష్మణ్ నాయక్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని, స్టాల్ లలో రైతులు పండ్ల




అమ్మకం చేపట్టారని, రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తున్నమని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....



పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా పాకిస్థాన్, బంగాదేశ్ దేశాలకు చెందిన వారు ఎవరైనా కూసుమంచి మండలంలో నివసిస్తుంటే వారిని వెంటనే గుర్తించి వారి స్వదేశానికి పంపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు కూసుమంచి ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీకి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి మాట్లాడుతూ ఉగ్రదాడి వల్ల అయాయకులైన టూరిస్టులు బలైనారని, దేశ ప్రధాని మోడీ పాకిస్థాన్, దేశస్థులు ఎవరైనా ఇంకా ఉంటే వారు వెంటనే స్వదేశానికి వెళ్లాలని, లేకుంటే వీసాలు రద్దు చేయబడి, వారిని బందీలుగా ప్రకటించాల్సి వస్తుందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా వినతి పత్రం అందించామన్నారు. అందుకు స్పందించిన ఇన్ చార్జ్ తహసీల్దార్ అలాంటి వారు ఎవరైనా ఉంటే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 06 మే 2025

# విజ్ఞానం రైతులకు అందించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-మార్కెట్ డిమాండ్ అనుగుణంగా సాగు చేస్తేనే రైతులకు మేలు**

**-వ్యవసాయ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం**

**-రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):/ రఘునాథ పాలెం, మే -05:** విజ్ఞానం రైతులకు అందించేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యాక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహార సంక్షోభం నుంచి బయటపడేందుకు మనం హరిత విప్లవం ప్రారంభించామని, నేడు మనం మనకు కావాల్సిన ఆహార ఉత్పత్తుల తయారీలో స్వావలంభన సాధించామని అన్నారు. నేడు రైతులకు దిగుబడి పెరిగినా లాభసాటి కావడం లేదని, రసాయనాల వాడకం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. దేశంలో ఉన్న విజ్ఞానం రైతుల దగ్గరకు తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. మన నేల రకం, స్వభావం అనుగుణంగా ఎరువులు, రసాయనాల అవసరం మేరకు మాత్రమే వాడాలని కలెక్టర్ తెలిపారు. మనం పంట వేసే ముందు ఎరువులు, రసాయనాలు ఎంత వేయాలో తెలుసుకొని అంతే వేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని అన్నారు. రైతులు పంటల మార్పిడి విధానం అమలు చేయాలని అన్నారు. చిన్న, సన్నకారు రైతులు కాకుండా 5 ఎకరాల, 10 ఎకరాలు ఉన్న రైతులు ముందుకు వచ్చి వారికున్న కొన్ని ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అన్నారు. ఒక రైతుకు మరో రైతును చూసి మాత్రమే నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల పంట పొలాలు ఉంటే నేడు వరి, పత్తి,మొక్కజొన్న 3 పంటలు 90 శాతానికి పైగా భూముల్లో రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పప్పు దినుసులు, మిర్చి, కూరగాయలు, పండ్ల సాగు ఉండేదని అన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని అన్నారు.

రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రత్యేకంగా మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. దళారులు లేకుండా రైతులు నేరుగా ప్రజలకు అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకసారి చర్చించుకొని మంచి ప్రయత్నం చేయాలని, ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మండలంలో నూతన సాగును ప్రోత్సహిస్తున్న రైతులను కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వైరా కేవీకే శాస్త్రవేత్తలు రవికుమార్, ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీడివో అశోక్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందడపు సుధాకర్, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘునాధపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రాఘురాం, డివిజన్ ఉద్యానవనాధికారి నగేష్, ప్రతిభ వేదవ్యాస్, శివ, వేంకటేష్, గ్రామ సెక్రెటరీ లాలయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-విద్యార్థులు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి**

**-పిల్లలకు ఆహ్లాదం పంచేలా బాలలసందనం సుందరీకరణ**

**-బాలలసదనం అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధ నకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ బాలలసదనం ను సందర్శించారు. ప్రభుత్వ విద్యలో వివిధ తరగతుల పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన బాలల సదనం పిల్లలను కలెక్టర్ అభినందించారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అన్ని రంగాలలో గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సమ్మర్ విడిదికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం బాలల సదనం సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవనాలకు వాల్ పెయింటింగ్, స్థలం చదును, శిథిలమైన గదుల తొలగింపు వలన సువిశాలమైన ప్లే గ్రౌండ్ రావడంతో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టులను పరిశీలించారు. భవనాలకు పిల్లల మనస్సు ప్రశాంతంగా ఉండే చిత్రాలను చిత్రికరించాలని, ఏసీ పనులను, మొక్కల పెంపు, గ్రీనరి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఇఇ కృష్ణ లాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-వివిధ అభివద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన కార్యక్రమాలు**

**-గవర్నమెంట్ హాస్పిటల్, రఘునాథపాలెం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):** మంత్రుల పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాధపాలెం వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్టా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాధపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలి, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మంత్రుల పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిం చాలని సూచించారు. మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నూతన భవనాలకు శంకుస్థాపన పూర్తిచేసిన తర్వాత కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు.

అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం విషయమై కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాలు, నిర్వహణ గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్, కార్లు పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా సూచికలు ప్రదర్శించాలని అన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజేశ్వర రావు, సహాయ మున్సిపల్ కమీషనర్ షఫీయుల్లా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# హైకోర్టు జస్టిస్ మృతికి సంతాపం తెలిపిన దమ్మపేట బార్ అసోసియేషన్



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – గౌరవ హైకోర్టు జస్టిస్ ఎంజి ప్రియదర్శిని ఆకస్మిక మరణం చాలా బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దమ్మపేట బార్ అసోసియేషన్ పేర్కొంది. సోమవారం గౌరవ జూనియర్ సివిల్ జడ్జ్ బి భవాని,బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు, గొంది మురళీమోహన్, ముప్పిడి శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్రబాబు, తమ బాలరాజ్, నల్లపూ ఉదయ్, గొంది సంధ్యారాణి, తిరుణాతి, సంజయ్, జె వి నరేంద్ర, కోర్టు సిబ్బంది మౌనం పాటించి కోర్టు విధులు బహిష్కరించారు. ప్రియదర్శిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని వారి ఛాంబర్లో అశ్వారావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు కాబడిన పోడు భూములను సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పముతో 100% సబ్సిడీతో సోలార్విద్యుత్ బోర్లు మోటార్లు ఇస్తున్న తరుణంలో చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అశ్వారావుపేట మండలం ఆకుపాకలో 225/33కే వి మంజూరు చేసినందుకు ధన్యవాదములు తెలుపుతూ ములకలపల్లి మండలం కమలాపురంలో 225/33కే వి లు శాంక్షన్ కొరకు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో కావడిగుండ్ల అశ్వారావుపేట అచ్యుతాపురం తిరుమలకుంట పార్యలగండి గ్రామాలలో నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ల శంకుస్థాపనలకు పైలెట్ ప్రాజెక్ట్ బెండాలపాడు గ్రామంలో బోర్ల ప్రారంభోత్సవాలకు విచ్చేయాలని ఆహ్వానించారు.

# దమ్మపేట జడ్ పి హెచ్ఎస్ పాఠశాలలో ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని పీఎం శ్రీ జడ్ పి హెచ్ ఎస్ దమ్మపేట పాఠశాలలో చదువుకునే బాల బాలికల కొరకు ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ సోమవారం ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరం ఈనెల 5వ తేదీ నుండి 21 వరకు కంప్యూటర్, కరాటే, నృత్యం లో శిక్షణ, క్రీడ విభాగంలో ఇండోర్,అవుట్ డోర్ గేమ్స్ లో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రతిరోజు నిర్వహించబడుతుంది. శిక్షణలో భాగంగా విద్యార్థులకు అల్పాహారం, మంచినీటి వసతులు ఏర్పాటు చేసారు. కరాటే శిక్షణ ఉదయం 6 గంటలనుండి 7 గంటలవరకు ఉంటుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి ఉష రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శిక్షణా తరగతుల వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )– పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో శ్రీశ్రీ ఎన్ అండ్ ఆర్ ఫాంల్యాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆదివారం ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం వారితో కలిసి బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రోత్సాహం ఇస్తుందని భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ లు ఉపయోగపడతాయన్నారు.

# ఇండ్ల లబ్ధిదారుల నుంచి వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు



**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హెచ్చరిక**

**కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హెచ్చరించారు.మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో సోమవారం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.36 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 36 లక్షల 4176 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసారు.అదేవిధంగా 44 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 13 లక్షల అరవై రెండు వేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వ ప్రతిష్టకు సంబంధించిందని ఇందులో ఎవరైనా లబ్ధిదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.మండలంలో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా అనంతారం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని,ఆ గ్రామంలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు తొలి విడత బిల్లులను అందజేయడం జరిగిందన్నారు.అదేవిధంగా మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలో లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలను(ప్రోసిడింగ్స్) ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా అధికారులు పర్యటించి లబ్ధిదారుల తుది సర్వేను నిర్వహించారని తెలిపారు.విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని,ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేస్తానన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,అందుకోసం తాను నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లకాలంలో ఎక్కడ పేదలకు ఇండ్లను అందజేయలేదని,ఊరికి దూరంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి కాంట్రాక్టర్లకు లబ్ధి జరిగేలా ప్రోత్సహించిందన్నారు.ప్రజల్లో అపోహలు సృష్టించేందుకే ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, అసత్య ప్రచారాలను ప్రజలు తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ మత విద్వేషాలను రెచ్చగొట్టి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తుందని, కేంద్ర ప్రభుత్వ కుయుక్తులను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని,ప్రజల ఆశీస్సుల తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన అభివృద్ధి లక్ష్యాలను చేరుకుంటామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కె స్వాతి బిందు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎస్సై బాదావత్ రవి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, డి ఈ నాగేంద్ర,పంచాయతీ రాజ్ ఏఈ, ఆర్ ఐ ఆదినారాయణ,కాంగ్రెస్ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు),భద్రాద్రి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వేల్పుల నరసింహారావు, రొకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, నాగేశ్వరరావు,లేళ్ల గోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గూగులోత్ ప్రియాంక నాయక్, మల్లెల నాగేశ్వరరావు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు మానుకోవాలి

**లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగానే జరిగింది**



ఆళ్ళపల్లి సూర్య (మేజర్న్యూస్) – మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కెక్కర్ల సునీత, సుతారి రమాదేవి, ముప్పారపు రాము, కీసరి సంతోష్, పూనెం నరేందర్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగానే జరిగిందని ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు మానుకోవాలని, ప్రతిపక్ష పార్టీలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపికపై అనవసరమైన రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వారి ఉనికిని కాపాడుకోవడం కొరకు లబ్ధిదారుల ఎంపిక కరెక్ట్ కాదని మాట్లాడుతున్నారన్నారు. తాము ఎంపిక చేసిన వారిలో అందరూ నిరుపేదలే ఉన్నారని మర్కోడు గ్రామపంచాయతీకి మొదటి విడతలో వచ్చిన ఇల్లులు మొత్తం 46 మర్కోడు గ్రామపంచాయతీలో ఇంకా ఇల్లు లేని పేదవారు ఉన్నారని వారందరికీ కూడా విడతల వారీగా ఇల్లులు మంజూరు చేసే బాధ్యత మన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వాల దశాబ్దాల పాలనలో ఒక్క నిరుపేద కి కూడా ఇల్లు ఇవ్వలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పేదవారికి ఇల్లు ఇస్తుంటే ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు జనాలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు ప్రతిపక్షాలు చెప్పే తప్పుడు మాటలు విని ప్రజలు ఎవరు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఇకనైనా ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికి కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని హితవు పలికారు.

# మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించండి

**చుక్కలు చూపిస్తున్న మున్సిపాలిటీ అధికారులు**



కొత్తగూడెం అర్బన్ సూర్య, ( మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ అధికారులు వారం రోజులు దాటిన కూడామంచి నీటిని సరఫరా చేయక ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని 1969 తెలంగాణ ఉద్యమ పోరాట సమితి అధ్యక్షులు నరసయ్య ముదిరాజ్ ఆరోపించారు. సోమవారం పట్టణ పరిధిలోని గాజులరాజ్యం బస్తీలో గల తెలంగాణ పోరాట సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.ప్రతినెల ఒకటి రెండు సార్లు ఈ తంతు కొనసాగుతుందని గత కొద్ది కాలంగా మునిసిపాలిటీ అధికారుల నిర్లక్ష్య కారణంగా పేద మధ్య తరగతి ప్రజలు మంచినీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం త్రాగు నీటిని కూడాక్రమం తప్పకుండ ఇవ్వడం లేదని పేర్కొన్నారు.పేద మధ్యతరగతి ప్రజల నుండి ముక్కు పిండి ఇంటి పన్ను పంపు బిల్లు వసూలు చేసే వారికి మంచినీటి సరఫరాపై శ్రద్ధ చూపకపోవడంచాలా విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో దేవలపల్లి రామ్మూర్తి కాకిల్లి సైమన్ ,ప్రసాద్ ,సత్తార్ బేగ్ , శ్రీనివాస్ ,తాటి శోభారాణి ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

### ఎమ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

### స్థల దాతలను అభినందించిన ఎమ్మెల్యే



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలోని రఘునాధపాలెంలో రూ 20 లక్షల అంచన ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కార్యాలయం స్థల దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో పంచాయితీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో ప్రజల సమక్షంలోనే ఎమ్మెల్యే పాయం మాట్లాడి ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేసారు. అలాగే పంచాయతీలలో నీటి సరఫరా గురుంచి, కరెంటు సమస్యల గురుంచి, ఇరిగేషన్, విద్య, వైద్యం,అన్ని సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వారం లోగ అన్ని సమస్యలు పరిష్కారం చేయాలనీ అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులయినా ప్రతీ ఒక్కరికి ఇప్పించే బాధ్యత తనదని తెలియజేశారు. అలాగే ప్రజలకి ఎలాంటి కష్టం రాకుండా అధికారులతో పనులు చేపిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతీ పథకం అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూసుకునే బాధ్యత తనై చూసుకుంటానని అని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయం కి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎమ్మార్వో నాగప్రసాద్, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కరక గూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్ మాజీ సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి, మండల నాయకులు ఎర్ర సురేష్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో కొత్త గనులు రాకపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం



### కార్మికులకు మెరుగైన వైద్యం కోసంసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు కు ఒప్పించాం

### ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయండి

### గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

**కొత్తగూడెంసింగరేణి, సూర్య (మేజర్న్యూస్)–** సింగరేణి లో కొత్త గనులు రాకపోవడానికి కారణం కేంద్రంలోని బిజేపి ప్రభుత్వమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఏఐటియుసి ఆఫీస్ శేషగిరి భవన్లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక సంఘాలను, కార్మికులను బలహీనపరిచే విధంగా తయారుచేసి, యాజమాన్యానికి లబ్ధి చేకూరే విధంగా నాలుగు కోడ్ లు ఉన్నాయని, దీనికోసం జాతీయ కార్మిక సంఘాలన్నిటిని కలుపుకొని మే 20న నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై దేశవ్యాప్త సమ్మెను సింగరేణి లో జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా సింగరేణిలో కోయగూడెం, సత్తుపల్లి ఓసీ లకు 2021-22న టెండర్లు పిలిచినా ఇప్పటికి పనులను ప్రారంభించలేదని, టెండర్ పాలసీ ప్రకారం సంవత్సర కాలంలో పనులు ప్రారంభించక పోతే ఆ టెండర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ విషయం పై కేంద్ర బొగ్గు గనుల కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క ను ఏఐటియుసి నాయకత్వం కలిసి కోయగూడెం, సత్తుపల్లి ఓబి, కోల్ టెండర్లను సింగరేణికి కేటాయించే విధంగా చూడాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో భూములు రేట్లు పెరగడంతో కార్మికులు భూమి కొనే పరిస్థితి లేదని, సింగరేణి కార్మిక వర్గానికి భూమిని కొని అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి వలన నూతన బొగ్గు గనులు రాకుండాపోతున్నాయన్నారు. సింగరేణిలో 27 అండర్ గ్రౌండ్ మైన్ లు, 17 ఓసిలు ఉంటే 2025 ఆర్థిక సంవత్సరంలో సుమారు రెండు అండర్ గ్రౌండ్ మైన్లను మూసివేయనున్నారని ఆయన పేర్కొన్నారు. అందులో బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని ఆర్కె 6, కేకే 5 మైన్లను బొగ్గు నిల్వలు తగ్గి నందున ఈ సంవత్సరంలో వాటిని మూయనున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా బొగ్గు ఉత్పత్తి కి పుట్టినిల్లు ఐన ఇల్లందులో సింగరేణి కార్మికులు ఒకప్పుడు 12,000 మంది ఉంటే నేడు 600 మంది కార్మికులు ఉన్నారన్నారు. జెకె 5ఓసి మూతపడ నుండడంతో 12 మంది ఆపరేటర్లను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. బొగ్గుకు పుట్టినిల్లుయిన ఇల్లందులో జెకె 5 ఓసి విస్తరణలో భాగంగా పూసపల్లి ఓసిని వెంటనే ప్రారంభించి, కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా చూడాలన్నారు. జె కె 5 ఓసి ఓబి, కోల్ టెండర్ ను ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పితే సింగరేణి కార్మికులు లేకుండా ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయిస్తారన్నారు.ఈ విషయంపై సింగరేణి సిఎండిని కలిసి జెకె 5 ఓసిలో కోల్ టెండర్ ను సింగరేణి సంస్థకు కేటాయిస్తే, సింగరేణి కార్మికులు బదిలీ కాకుండా ఇక్కడే ఉండే అవకాశం ఉంటుందన్నారు. సింగరేణి కార్మికునికి ఇల్లు కట్టుకోవడానికి పది లక్షల వడ్డీ లేని రుణం ఇచ్చినట్లు, కోల్ ఇండియా తరహాలో 30 లక్షలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలన్నారు. సింగరేణి అండర్ గ్రౌండ్ మైన్లు ఉన్నచోట సింగరేణి కార్మికులే క్యాంటీన్ నడిపే విధంగా చూడాలన్నారు. సింగరేణి కార్మికుల వైద్యం కోసం సంవత్సరానికి రూ 200 కోట్ల ఖర్చు చేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్ లు కార్మికుల దగ్గర నుండి రూ 20 వేల నుండి లక్ష వరకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారని ఆయన ఆరోపించారు. సింగరేణి ఆధ్వర్యంలో ఓ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటుచేసి కార్మికుల వైద్యం కోసం పైసా ఖర్చు లేకుండా చూడాలన్నారు. సింగరేణిలో 2023 డిసెంబర్లో ఏడవ సారి జరిగిన యూనియన్ ఎన్నికల సమయంలో కార్మికులకు ఏఐటియుసి చేసిన 48 వాగ్దానాలను మేనేజ్మెంట్ తో చర్చించి నెరవేరుస్తూ వేస్తున్నామని ఆయన అన్నారు. ఇందులో ముఖ్యమైనవి ప్రతి కార్మికుడికి సొంత ఇంటి పథకం ప్రతిపాదన, హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కార్మికులకు వైద్య సేవలు అందించడం, కొత్త బొగ్గుగనుల ప్రతిపాదనలు, ఆదాయ పన్ను మినహాయింపు లాంటివి ఉన్నాయని ఆయన తెలిపారు. సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణిలో జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ కార్యదర్శి ఎస్వి.రమణ మూర్తి, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, నాయకులు వీరస్వామి, ఎ.లక్ష్మినారాయణ, రాజేశ్వర్ రావు, బండారు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి

### జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో రెడ్డి భాస్కర్ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్తగూడెం క్రికెట్ చాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా లక్కినేని సత్యనారాయణ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమన్నారు. గెలిచినా వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని,ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, శ్రీనివాస్, రమేష్, క్రాంతి, గొల్లపల్లి అశోక్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ హాల్ నిర్మాణానికి సింగరేణి స్థలం కేటాయించాలి –బండారి



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులోకమిటీ హాల్ నిర్మాణానికి సింగరేణి స్థలం కేటాయించాలని మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి కోరారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యాచందనకు కమిటీ హాలు నిర్మాణానికి రూ 50 లక్షల నిధులు మంజూరు ప్రక్రియ కూడా పూర్తయి శంకుస్థాపన చేసి ఉన్నారని విఅంతిపత్రం అందజేసారు. సింగరేణి అధికారులతో మాట్లాడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని నిధులు వృధా కాకుండా త్వరగా అధికారులతో మాట్లాడలని బండారి కోరారు. అదేవిధంగా 35 వార్డులోని రూ 40 లక్షల రూపాయలతో డ్రైన్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయి స్థానిక శాసనసభ్యులు గారిచే శంకుస్థాపన చేయడం కూడా జరిగింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ట్రైన్ల నిర్మాణం జాప్యం జరుగుతుందని అని డ్రైన్ ల టెండరు ఓపెన్ చేసి డ్రైనల నిర్మాణం చేపట్టాలనిబండారి కోరారు.

# నూతన జీఎం ఐడిని సన్మానించిన ఏఐటీయూసీ బృందం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** నూతనంగా జీఎం ఐడిగా బాధ్యతలు చేపట్టిన బి రవికుమార్ ని ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కె రాజ్ కుమార్ సమక్షంలో సోమ వారం సన్మానించారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సారయ్య, సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్, బ్రాంచ్ సెక్రెటరీ ఎస్ వి రమణ మూర్తి, సెంట్రల్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ రామ్ శంకర్, హాస్పిటల్ ఫిట్ సెక్రెటరీ అనంతలక్ష్మి, ఎస్ అండ్ పిసి పిట్ సెక్రెటరీ బొంతు శీను, మడిపల్లి శీను, రంజిత్,ఉమెన్స్ సెల్ ప్రెసిడెంట్ ఉష,పూజిత, రంజిత, సుష్మా, తదితరులు పాల్గొన్నారు.

## కూలీ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీ లైన్ కొత్తగూడెంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే బాల బాలికల కొరకు సోమవారం ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పర్సన్ మునిగ సుజాత హాజరయి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఇందులో కంప్యూటర్ పరిజ్ఞానం, డ్రాయింగ్ అండ్



పెయింటింగ్, యోగా, వ్యాయామము, క్రీడలు 15 రోజుల వరకు మధ్యలో పబ్లిక్ హాలిడేస్ మినహాయించి ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడతా యన్నారు. అనంతరం ప్రభుత్వ కూలీల లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో స్కూల్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి తండ్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా లాలు, ఉపాధ్యాయులు భూక్యా హరిబాబు , రామారావు, మాజీ వార్డు కౌన్సిలర్ బండారి రుక్మాంగధర్, దేవిలాల్, రామారావు, గుమలాపురం సత్యనారాయణ రజిత, వార్డు ఆర్‌పి, పాఠశాల తల్లిదండ్రులు శిక్షణా తరగతుల వాలంటీర్లు, బస్తీ వాసులు, విద్యార్థినీ, విద్యార్థులు సుమారుగా 30 మంది పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాలి

### సింగరేణి జిఎం పర్సనల్ కు స్ట్రైక్ నోటీసు ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్ న్యూస్) –** కార్మిక చట్టాల స్థానంలో అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించి వేసే లేబరకోడ్ లను నిలిపివేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని,కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పని గంటలను పెంచాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న ఒక్కరోజు సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సింగరేణి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో జనరల్ మేనేజర్ పర్సనల్ కవిత నాయుడు కి స్ట్రైక్ నోటీస్ ను ఏఐటీయూసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పోరాడే హక్కును,యూనియన్ పెట్టుకునే హక్కును హరించేవేయడం సరికాదని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అప్పటివరకు ఐ పవర్ కమిటీ వేతనాలు లేదా రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవోలను విడుదల చేసి తక్షణమే వేతనాలను పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖాళి క్వార్ టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని,తక్షణమే ఈఎస్ఐను అమలు చేయాలని, చేస్తున్న పని ఆధారంగా హైలీ స్కిల్డ్, స్కిల్డ్,సెమిస్కిల్డ్ వేతనాలను చెల్లించాలని, సీఎంపిఎఫ్ పాసుబుక్కులను అప్డేట్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పిట్టల రామచందర్,కే నరసింహారావు,గుర్రం శ్రీను,సిహెచ్ శ్రీను, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, ఇతరులు వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ జూన్ 9 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కొత్తగూడెం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈనెల 5 నుండి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తామన్నారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గానీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసు రాజీ పరుచుకుంటామని తెలిపితే న్యాయ సేవా అధికార సంస్థ వారు అందుకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొంటారన్నారు. వారి కేసు ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో గానీ వారి న్యాయవాదుల సమక్షంలో గానీ లేదా మధ్యవర్తిత్వం నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. పై ప్రత్యేక లోక్ అదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించాటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాలలో చెక్ అమౌంట్ చెల్లించేలా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారన్నారు. కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ లన్ని పైన సూచించిన తేదీలలో సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.

## సింగరేణిలో "కుర్చీ" కోసం కీచులాట

**సంస్థలో ఎవరిష్టం వారిదేనా!**

**ఉన్నతాధికారులు ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతారు చేస్తున్న జిఎం**

**సింగరేణిలో పాలన అటకెక్కిందా!**

**సంస్థ అడ్మినిస్ట్రేషన్ ను గాడిలో పెట్టేది ఎవరు!**




**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో పాలన గాడి తప్పుతుందా అన్న అనుమానాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. గత నెలలో సంస్థలోని అటవీ శాఖకు సంబంధించి జి ఎం పదవి విరమణ చేయడంతో ఆ కుర్చీ కోసం ఇద్దరు ఏజీఎం స్థాయి అధికారులు తనకంటే తనకు కావాలంటూ పోటీపడిన విషయం మర్చిపోకముందే మరొక జి.ఎం స్థాయి సీటు కోసం ఇరువురి అధికారులు పోటీపడుతున్నారు. ఈ విషయం చిలికి చిలికి గాలివానగా మారి సింగరేణిలో పనిచేస్తున్న అధికారులను గాడిలో పెట్టేది ఎవరు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిస్థితి ఇలానే కొనసాగితే ఎలా అంటూ సామాన్యులు సైతం ప్రశ్నించుకుంటున్నారు. జీఎం కూర్చో కోసం అదే శాఖలో పనిచేస్తున్న ఏజిఎం స్థాయి ఇద్దరు అధికారులు ఆ కుర్చీ కోసం పోటీలు పడి పైరవీలు చేసుకున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లారు. ఆ సంఘటన మర్చిపోకముందే సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఇ ఇ సెల్ జీఎం కుర్చీకి మరోసారి అదే పరిస్థితి నెలకొంది అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సింగరేణిలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఇదేమి తలనొప్పి రా బాబు అంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే సింగరేణిలో ఎవరిష్టం వారిదేనా? అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులు సైతం అమలు చేయకపోవడం ఏమిటంటు పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఇదేమి కుర్చీలాట? పాలన ఆగమాగంగా తయారైందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అడ్మినిస్ట్రేషన్ సైతం అటుకెక్కిందా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పైనుంచి కింది వరకు ఇష్టరాజ్యాంగ పదవులు పదోన్నతులు పొందుతున్నారన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ సీట్లో ఎవరుంటారు తెలియని పరిస్థితి నెలకొంది. సింగరేణి అడ్మినిస్ట్రేషన్ గాడిలో పెట్టేది ఎవరు?. అందరూ పదవుల కోసం అర్రులు చాచేవారు అర్హులేనా అనే గుసగుసలు. సంస్థలోని ఇ ఇ సెల్లులో బదిలీ అయిన జిఎం నికోలస్ కుర్చీని వదిలిపెట్టకుండా కూర్చోవడాన్ని కార్మిక సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు సింగరేణిలో జరుగుతున్న పరిస్థితులను గమనించిన కార్మిక సంఘాల నాయకులు కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయ చైర్మన్, ధర్మకర్త, జిల్లా ఆర్‌టిఏ మెంబర్‌లకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ గా మున్నూరు కాపు కులస్తులైన బాలినేని నాగేశ్వరరావు, దుగ్గిరాల సుధాకర్ ధర్మకర్తగా, బాదర్ల జోషి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్‌టిఏ మెంబర్ గా నియమితులైన సందర్భంగా వారికి తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో ఘన సన్మానం చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలక పదవులు అయినటువంటి పెద్దమ్మ తల్లి దేవాలయ చైర్మన్,జిల్లా ఆర్‌టిఏ మెంబర్ పదవులు మున్నూరు కాపు కులస్తులకు దక్కడం అభినందనీయమని, భవిష్యత్తులో వివిధ రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి మున్నూరు కాపులు చురుగ్గా ఆయా పార్టీలో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ పదవులు పొందాలని అన్నారు. అలాగే పెద్దమ్మ తల్లి దేవాలయ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్త దుగ్గిరాల సుధాకర్, జిల్లా ఆర్ టిఏ మెంబర్ బాదర్ల జోషి వీరందరూ వారి పదవీకాలంలో ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. అనంతరం పదవులు పొందిన వారు మాట్లాడుతూ తమకు పదవులు వచ్చిన సందర్భంగా తమ కుల సంఘం గుర్తించి సన్మానం చేయడం పట్ల ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో మున్నూరు కాపులకు ఎటువంటి పదవులు వచ్చిన ఇలాగే అభినందిస్తూ వారిని మరింత ఉత్సాహపరిచే విధంగా పలు కార్యక్రమాలు చేయాలని, తమ పదవీకాలంలో ప్రజలకు మంచి సేవలు అందిస్తూ అందరికీ నిత్యం అందుబాటులో ఉంటామని, తమకు పదవులు ఇచ్చినటువంటి రాజకీయ పార్టీలకు మరియు నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం నాయకులు కాంపెల్లి కనకేష్ పటేల్, చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, పూసల విశ్వనాథం, గోవాడ రవి, పత్తిపాటి శ్రీనివాసరావు, సమ్మెట అప్పారావు, పూసల కొండలరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, మేడిశెట్టి సాంబశివరావు, తోట లోహిత్ సాయి, అడపా శ్రీనివాసరావు, ఆది రాజేష్, తోట అనిల్, దుగ్గిరాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న సింగరేణిలో దేశవ్యాప్త సమ్మె

### సి అండ్ ఎండీ బలరాంకు సమ్మెనోటీసు అందజేత

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** బొగ్గుపరిశ్రమ రక్షణ,నూతన బొగ్గు గనులు,4లేబర్ కోడ్ ల రద్దు,. కనీస వేతనం రూ 26వేలు, సమాన పనికి సమాన వేతనం తదితర 17డిమాండ్ల పరిష్కారం కై సింగరేణిలో ఈనెల 20న సమ్మె చేసేందుకు సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.ఈ మేరకు హైదరాబాదులో సింగరేణి భవన్ లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ని కలిసి సమ్మె నోటీసును అందజేసారు.సమ్మె నోటీసును ఇచ్చిన వారిలో హెచ్ ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహమ్మద్,జి ఎల్ బి కే ఎస్ ఐ ఎఫ్ టి యూ జనరల్ సెక్రెటరీజె.సీతారా మయ్య, తెలంగాణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కామెర గట్టయ్య, ఏ ఐ ఎఫ్ టి యూ అధ్యక్షులు జి. రాములు,టి ఎన్ టి యూ సి జనరల్ సెక్రెటరీ మణిరాంసింగ్,ఎస్ జి కే ఎస్ అధ్యక్షులు మహేందర్ లు ఉన్నారు. అదేవిద్ధమగా సమ్మె నోటీసును డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సెంట్రల్ డి శ్రీనివాసులు కి అందజేసారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలరక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణిలో బొగ్గు బ్లాక్ లను అమ్మకానికి కేంద్ర ప్రభుత్వం. పూనుకుందని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా



కొన్ని కార్మిక సంఘాలు వ్యవహరించటం అన్యాయ మైందన్నారు.లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థలో నూతన భూగర్భ గనులకు అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల ను పెంచాలని, అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల చెల్లించాలని,కార్మిక వర్గం మనుగడకు ముప్పు తెస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని తదితర 17 డిమాండ్లతో 20న సింగరేణి కార్మిక సంఘాలు సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి అధ్యక్షులు బోసు కార్మిక సంఘాల నాయకులు ఏడుకొండలు,కృష్ణ, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జియం కు సమ్మె నోటీస్ అందజేసిన సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ



### ఈ నెల 20న దేశ వ్యాపిత సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలి

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి జనరల్ మేనేజర్ జిఎం వీసం కృష్ణ కి సమ్మె నోటీస్ అందజేశారు.అనంతరం ఎస్ ఏ నబి, మల్లెల వెంకటేశ్వర్లు, బి రామ్ సింగ్, పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె జాతీయ సంఘాలతో పాటు రాష్ట్ర సంఘాలు కూడా ఈ సమ్మెలో10 పది డిమాండ్లతో, కనీస వేతనం 26 వేలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ రద్దు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు చట్టప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్లతో సమ్మెలో పాల్గొంటున్నాయన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచక 8 సంవత్సరాలు అయిందని,వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సింగరేణి కాంటాక్ట్ కార్మికులు సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీతాలు పెంచేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులు నిరువదిక సమ్మెకు పిలుపు ఇవ్వవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాయం వెంకన్న, తాళ్లూరి కృష్ణ కొత్తపల్లి రఘు బియ్యాని కాంతారావు పాల్గొన్నారు.

## ఘనంగా కారల్ మార్క్స్ జయంతి వేడుకలు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏలూరు భవన్లో కార్ల్ మార్క్స్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్లు మాట్లాడుతూ సోషలిజానికి



మొట్టమొదటిసారిగా ఒక శాస్త్రీయ రూపం ఇచ్చి పెట్టుబడిదారీ విధానం స్థానంలో సోషలిజం రావడం అనివార్యమని చెప్పిన మహామేధావి కారల్ మార్క్స్ అని వారు అన్నారు.కారల్ మార్క్స్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి విప్లవ జోహార్లు అర్పించారు. పెట్టుబడిదారీ విధానంలో ఆవిర్భవించిన కార్మికవర్గం పెట్టుబడిదారీ విధానాన్ని అంతమొందించి, సోషలిజాన్ని సాధిస్తుందని స్పష్టం చేసిన దార్శినికుడాయన అని అన్నారు.మార్క్సిజాన్ని ఆయుధంగా చేసుకుని అనేక దేశాల్లో దోపిడీని కార్మిక వర్గం అంతం చేసిందని సోషలిస్టు విప్లవాలు సాధించిందని, గత శతాబ్దం చివరిలో సోషలిజానికి తగిలిన ఎదురుదెబ్బలతో మార్క్సిజం పని అయిపోయిందని, సోషలిజం కొరగానిదని పెట్టుబడిదారీ పండితులు ప్రచారం చేసుకున్నారన్నారు. కానీ 2008లో అమెరికాలో ప్రారంభమై, ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక సంక్షోభం పరిస్థితిని మార్క్ ఇజం మార్చివేసిందని అన్నారు. ప్రస్తుత ఈ సంక్షోభములో మార్క్స్ మార్గమే శిరోధర్యం అని అన్నారు.ఈ జయంతి కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్, నాగరాజు, కౌసల్య, కోటమ్మ, కుమారి పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ కేటాయించండి : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు పత్రం అందజేత

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) :** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద నాయకులు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో వినతిపత్రం అందచేసారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ,మండల కార్యదర్శి బానోతు ధర్మ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ మండల పరిధిలోని వీరభద్రపురం గ్రామవాసులను ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులుగా గుర్తించాలని కోరారు. వినతిపత్రానికి స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వారితో మాట్లాడుతూ



దశలవారీగా ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని, ఆ బాధ్యతను తాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలొ మండల నాయకులు లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, గంగాల వెంకటమ్మ, కల్తీ శేఖర్, పూణెం నరేష్, కల్తీ సురేష్, కృష్ణవేణి, వసంత, సుజాత, పూజ, బుజ్జమ్మ, అనసూర్య,సావిత్రి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు బిజెపి మండల అధ్యక్షుడిగా భూక్య రమేష్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండల బిజెపి పార్టీ సమావేశం సోమవారం కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నివాసంలో జరిగింది.ఈ సమావేశంలో బిజెపి పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా



నియమితులైనా భూక్య రమేష్ ను కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. చిలుకూరి రమేష్ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడిగా నియామితులైన మండలంలోని గ్రామాల్లో బిజెపి పార్టీని సంస్థాగతంగా బలోపేతానికి కృషి చెయ్యాలని అన్నారు.నూతన మండల అధ్యక్షుడు భూక్య రమేష్ మాట్లాడుతూ మండలంలో పార్టీ నిర్మాణానికి శక్తివంతం లేకుండా పనిచేస్తానని,బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటానని పేర్కొన్నారు. పార్టీలోని అందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి మండల మాజీ అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,తెల్లం నరసింహారావు,నిమ్మటూరి రామారావు, ధారావత్ బాలకిషన్, గుగులోత్ రాంబాబు, భూక్య రవి, భూక్య చరణ్, సిరిపురపు పుల్లారావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## జీఎం సెక్యూరిటీని కలిసి వినతిపత్రం అందజేశిన ఏఐటీయుసి బృందం

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో సోమవారం ఇల్లందుకు వచ్చిన సింగరేణి జీఎం సెక్యూరిటి లక్మినారయణ కార్పొరేట్ను ఎస్, పీసీ ఆఫీసులో



మర్యాద పూర్వకంగా ఏఐటీయూసీ యునియన్ ప్రతినిధి బృందం కలిశారు. ఈసందర్భంగా జీఎం కు సిబ్బంది సమస్యలతొ కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ అండ్ పీసి ఎఐటియుసి పిట్ కార్యదర్శి దాట్ల వెంకటెశ్వర్లు మాట్లాడుతూ ప్లెడె ఎన్-1ను సవరించి అందరికీ ప్లెడెలు వర్తింపజేయాలని, ప్రతి కంప్యూటర్ చెక్ పోస్టులో ఎసి సౌకర్యం కల్పించాలని, కొయగూడెం ఓసి చెక్ పోస్టు ఓవర్ హెడ్ ట్యాంక్ నిటి సరఫరా చేయాలని,ఇనుప చెక్ పోస్ట్ షెడ్ ల స్థానంలో నూతన కాంక్రీటు బిల్డింగ్ లను ఎర్పాటు చెయాలని,ఎస్ అండ్ పిసి కార్యాలయంలో చల్లని మంచి నీటిని ఉంచె విదంగా కూలర్ ఎర్రాటు చెయాలని,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెసవి కాలం పూర్తి అయ్యోంత వరకు డ్రిల్, పీటీ లను రద్దు చేయాలని తదితర అంశాలపై నాయకులు వినతిపత్రం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ సహయ కార్యదర్శి ఎస్ రవి, మహ్మద్ నజీర్దున్, సురేష్, మురహరి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి

### జిల్లా డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం మండల కమిటీ



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలం, పట్టణం లో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, పైలట్ గ్రామంగా ప్రకటించిన పూబెల్లి గ్రామంలో ఇళ్ళు మంజూరు అయిన వారితో పాటు మిగిలిన వారిలో అర్హులుగా ఉన్న వారికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలనీ, గిరిజనుల సాగు భూములకు విద్యుత్ లైన్లను ఉచితంగా మంజూరు చేయాలనీ కోరుతూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో, గిరిజన రైతులతో కలిసి సోమవారం జిల్లా డిప్యూటీ కలెక్టర్ ను కలసివినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ వజ్జ సురేష్ సమస్యలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రాజకీయ జోక్యం లేకుండా నిష్పాక్షపాతముగా ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని,పూబెల్లి గ్రామంలో గతంలో ఊరు మొత్తం తగల బడి మంటల్లో ఇళ్లు కాలిపోయిన తర్వాత వచ్చిన ప్రభుత్వ ఇళ్ళు తప్ప ఆ తర్వాత వచ్చిన ఇందిరమ్మ ఇళ్ళు చాలా తక్కువేనని దానిని సాకుగా చూపించి కొంత మందికి ఇళ్ళు మంజూరు చేయడం లేదని అన్నారు. ఇంకా లబ్ధిదారులు చాలా మంది ఉన్నారని వారందరికి ఇవ్వాలని అన్నారు.ఐటిడిఏ ద్వారా పిఓ గిరిజనుల సాగు భూముల్లో స్తంబాలు, విద్యుత్ లైన్ లు ఏర్పాటు చేసి కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ వజ్జ సురేష్ తొ పాటు మూతి రాజశేఖర్, ఉమా, లత, హేమ, కౌసల్య,కాంతమ్మ, కోటమ్మ,వెంకటమ్మ, సుమలత, హైమ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
-భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
-బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో):/బోనకల్, మే-5
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. గార్లపాడులో చేపట్టిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి (67) దరఖాస్తులు స్వీకరించి, రశీదులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల తహసీల్దార్ ఏ. పున్నంచందర్, ఆర్ఐ మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో సిపిఐ సర్పంచ్-ఎంపీటీసీ- కౌన్సిలర్ స్థానాల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-మదుపల్లి సిపిఐ గ్రామ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
-మదుపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శిగా జిల్లా బ్రహ్మం ఎన్నిక




మధిర, సూర్య మేజర్ న్యూస్ :
భారతదేశంలో మహోజ్వల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం సీపీఐ శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ శ్రేణులకు పిలుపునిచ్చారు.మధిర మున్సిపాలిటీ పరిధి మదుపల్లి గ్రామంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు అధ్యక్షతన సీపీఐ గ్రామ శాఖ మహాసభ సోమవారం నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ హాజరై మాట్లాడుతూ,నిరంతరం కార్మిక,కర్షక ,పేద,బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, దోపిడీ లేని వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లుగా పనిచేస్తుందని అన్నారు.దేశ రాజకీయ వ్యవస్థలో ప్రజల కోసం పనిచేసే పార్టీగా సీపీఐ కీర్తించబడుతుందని,దేశం కోసం,దేశంలోని అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ,మానవ హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐ అని కొనియాడారు.దేశంలో పాలకులు ఎందరు మారినా ఒక్క ప్రజల పక్షాన నిలిచే పార్టీగా సీపీఐ కి పేరుందని, అలాంటి పార్టీని బలోపేతం చేసుకోవడం కోసం శ్రేణులంతా పట్టుదలతో కృషి చేయాలన్నారు.అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో సర్పంచులు,ఎంపీటీసీ స్థానాలతో పాటు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎంపీపీ,స్థానాలు గెలుపొందడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని,అందుకు నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించి గత వైభవాన్ని పార్టీకి తీసుకురావాలన్నారు.కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు మదుపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా జిల్లా బ్రహ్మం ఎన్నిక కాగా,సిపిఐ మదుపల్లి గ్రామ శాఖ సహాయ కార్యదర్శిగా అన్నవరపు సత్యనారాయణ,రంగు నాగకృష్ణ ఎన్నికయ్యారు.ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెదవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,సింగ్ నరసింహారావు,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,ఎం ఏ. రహీం,పంగా శేషగిరిరావు, తలారి రమేష్,సిపిఐ మదుపల్లి గ్రామ శాఖ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సీఎస్‌సీల మోసం...

-సింగరేణి మండలంలో అమాయకుల బ్యాంకు ఖాతాలో డబ్బు మాయం...



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి మే5) మండలంలోని సీఎస్‌సీ (కస్టమర్ సర్వీస్ సెంటర్)ల మోసాలు రోజుకు ఒకటి వెలుగులోకి వస్తున్నాయి. ఎస్‌బీఐ కారేపల్లికి అనుబంధం సీఎస్‌పీలో స్వయం సహాయక సంఘం డబ్బులు రూ.20వేలు మాయం చేస్తే ఆలస్యంగా వెలుగులోకి వచ్చి తిరిగి పైకం చెల్లించారు. సోమవారం ఎస్‌బీఐ మాధారం అనుబంధ సీఎస్‌పీ పెన్షన్ తీసుకోవటానికి వచ్చి వృద్ధురాలిని బురిడి కొట్టించి రూ.430 అదనంగా కాజేసిన వైనం బయటపడిరది. కారేపల్లి మండలం భల్లునగర్‌తండాకు చెందిన కబత్రి అనే వృద్దురాలు తన పెన్షన్ పైకం కోసం కారేపల్లిలోని మాధారం ఎస్‌బీఐ కు అనుబంధ సీఎస్‌పీకి వెళ్ళింది. వృద్ధురాలి వేలిముద్రలు తీసుకున్న సీఎస్‌పీ నిర్వాకులు ఎస్‌బీఐ ఖాతాలో ఉన్న రూ.4030, పోస్ట్ ఆఫీస్ ఖాతాలో ఉన్న రూ.400 డ్రాచేసి, వృద్ధురాలికి మాత్రం రూ.4వేలు చేతిలో పెట్టారు. వృద్దురాలి ఆకౌంట్ నెంబర్ అమె కుమారుడు మోహన్ సెల్ ఫోన్ లింక్ ఉండటంతో అతనికి డబ్బులు డ్రాచేసినట్లు మెసేజ్‌లు వచ్చాయి. పెన్షన్ పైకం ఎంత తీశావని తన తల్లిని మోహన్ ప్రశ్నించగా రూ.4వేలు అని చెప్పింది. మెసేజ్‌లో మాత్రం 4430గా రావటంతో కుమారుడు మోహన్ సీఎస్‌పీ సంప్రదించగా మొదట రూ.4వేలు డ్రాచేశామని చెప్పారు. సెల్ మెసేజ్ చూపగా కంగుతిన్న నిర్వాహకులు సాంకేతిక లోపం అంటూ రూ.400లను తిరిగి ఇచ్చివేశారు. రెండు బ్యాంకు ఖాతాల నుండి ఎందుకు డ్రాచేశారని నిలదీయగా బ్యాలన్స్ తెలుసుకోవటానికి వేలిముద్ర వేయించగా పొరపాటున డబ్బులు కట్ అయ్యాయంటూ పొంతలేని సమాధానం ఇచ్చారు. ఈవిషయమై బాధితులు ఎస్‌బీఐ మాధారం బ్రాంచి మేనేజర్‌కు పిర్యాదు చేశారు.

# మే 6న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ ....

ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి

ఖమ్మం (సూర్య బ్యూరో):
డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-I, ఖమ్మం -II, సత్తుపల్లి లకు సంబంధించిన వివిధ గంజాయి/డ్రగ్స్ కేసులలో పట్టుబడిన (18) ద్విచక్ర వాహనాలను మే 6న ఉదయం 11.00 గంటలకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, ఖమ్మం-I, టీడీపీ ఆఫీస్ రోడ్, ఖమ్మం నందు "ఎక్కడ ఉంది అలాగే" పద్ధతిలో వేలం నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల వారు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-II, నందు గల వాహనాలను పరిశీలించి వేలంలో ఈఎండి ధరావత్తు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని, వేలంలో వాహనం పొందిన వారు మొత్తం డబ్బులు జి.ఎస్.టి.తో కలిపి చెల్లించాల్సి ఉంటుందని, వేలంలో వాహనం పొందని వారికి వేలం తర్వాత వారు కట్టిన ఈఎండి తిరిగి చెల్లించబడుతుందని, నిబంధనలకు సంబంధించి తుది నిర్ణయం డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ, ఖమ్మం వారిదని డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# (షార్ట్ సర్క్యూట్)విద్యుద్ఘాతంతో పోటో స్టూడియో కాలిపోయిన దృశ్యాలు...

-సుమారు రూ.10 లక్షలు నష్టం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి మే5) సింగరేణి గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో చందు ఫోటో స్టూడియో లో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించి స్టూడియోలో విలువైన వస్తువులు అగ్నికి ఆహుతైనాయి. పెద్ద జిరాక్స్ మిషన్, కంప్యూటర్లు,పోటో, వీడియో కెమెరాలు కాలిపోయాయి. రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సీతారాములు స్టూడియో నుండి పొగలు రావటాన్ని చూచి ఫైర్ స్టేషన్‌కు, స్టూడియో యాజమానికి సమాచారం ఇచ్చారు.ఇల్లందు నుండి ఫైరింజన్ వచ్చి మంటలను ఆర్పివేసింది. ఈ అగ్నిప్రమాదంలో రూ.10 లక్షల విలువైన వస్తువులు కోల్పయినట్లు బాధితుడు దారావత్ రాంచంద్ ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి సంబంధించి పోలీసులకు పిర్యాదు చేశారు.రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సామినేని నర్సింహారావు స్టూడియోను సందర్శించి పంచానామా నిర్వహించారు.

# యువవికాసానికి సిబిల్ స్కోర్ లింక్ వద్దు

-ఎంఆర్‌పీఎస్ వినతి



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి మే5)నిరుద్యోగులకు ఉపాధి మార్గాన్ని ఇచ్చే యువవికాస పథకానికి పాన్ కార్డు, సిబిల్ స్కోర్, ప్రయివేటు బ్యాంకులతో రుణాలకు లింక్ పెట్టవద్దంటూ సోమవారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్‌మాదిగ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభ్యున్నతికి ప్రవేశ పెట్టిన ప్రభుత్వ రుణాలకు సిబిల్ స్కోర్‌కు ముడి పెట్టటం వలన బ్యాంకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తాయన్నారు. యువవికాసం సక్రమంగా అందాలంటే సిబిల్, పాన్‌కార్డు, ఇతర బ్యాంకులలో రుణాలతో సంబంధం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎస్సీ లోని 59 కులాలకు అందేలా చర్యలుతీసుకోకావాలనికోరారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిసైతం వినతిని పంపినట్లు తెలిపారు.